



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 276 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 24 జూన్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




## పొలిటికల్ గవర్నెన్స్‌తోనే
# అభివృద్ధి

- అధికారులు-ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలి
- నియోజకవర్గాల బాధ్యత ఎమ్మెల్యేలు, ఎంపీలదే..
- యోగాడే స్ఫూర్తితో ముందుకుసాగుదాం
- మనందరి ఉమ్మడి టార్గెట్ 2029, 2047
- ఐఏఎస్‌లు 'బంగారు కుటుంబాలు'ను దత్తత తీసుకోవాలి
- 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- ప్రజాప్రతినిధులు-అధికారులతో తొలిసారి వినూత్న సదస్సు
- యోగాడే సక్సెస్ చేసిన అధికారులు, ఉద్యోగులకు సన్మానం

**అమరావతి, విశ్వం వాయిస్ ప్రతినిధి న్యూస్ జూన్ 23**

పొలిటికల్ గవర్నెన్స్‌తోనే రాష్ట్రంలో నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. యోగా డే స్ఫూర్తితో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్‌ను నిర్మిద్దామని, మనందరి ఉమ్మడి లక్ష్యం 2029, 2047 కావాలని పిలుపునిచ్చారు. ఐఏఎస్ అధికారులు 'బంగారు కుటుంబాలు'ను దత్తత తీసుకుని.. వాళ్ల ఉన్నతికి కృషి చేయాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లో 15 శాతం వృద్ధి రేటు సాధించాలని... నిర్దిష్ట లక్ష్యాలతో ముందుకెళ్లి... వినూత్నంగా ఆలోచిస్తేనే ఆశయాలు నెరవేరతాయని ముఖ్యమంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారం అమరావతి సచివాలయం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలన తొలిఅడుగు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తవుతుంది. అప్పటికి దేశ ముఖచిత్రాన్ని - మిగతా3లో





## ఉగ్ర మూకలకు వణుకు పుట్టించడంలో ఆపరేషన్ సిందూర్ సక్సెస్

- సైన్యం చేపట్టిన ఆపరేషన్ అన్ని లక్ష్యాలనూ సాధించింది
- ఇది వికసిత్ భారత్ దార్శనికతకు ఓ కర్మగ్రంథంగా మారుతుంది
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## జగన్ రాజకీయ ముసుగులో
# ఉన్న నేరస్తుడు



- జగన్‌కు రాజకీయ లబ్ధి తప్పా.. మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా
- హింసను జగన్ సమర్థించుకుంటున్నారు
- సింగయ్యను సమయానికి ఆస్పత్రికి తరలిస్తే బతికేవారు
- దళితుడు జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదు

**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి,జూన్ 23:-**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ధ్వజమెత్తారు. జగన్ వాహనం కింద ఓ వ్యక్తి పడిన ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. దయ, జాలి లేకుండా అతడ్ని ముళ్ల పొదల్లో పడేశారని హోంమంత్రి అనిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇవాళ (సోమవారం) ఏపీ సచివాలయంలో హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించామని స్పష్టం చేశారు. పరామర్శకు వెళ్తూ జగన్ రోడ్‌షో చేశారని ధ్వజమెత్తారు. ఉదయం పదిన్నరకు తాడేపల్లి నుంచి బయల్దేరిన జగన్.. సాయంత్రం 4 గంటలకు రెంటపాళ్ల చేరుకున్నారని తెలిపారు. జగన్ కావాలనే బలప్రదర్శన చేసుకుంటూ వెళ్లారని చెప్పుకొచ్చారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తుడు సింగయ్యను సమయానికి ఆస్పత్రికి తరలిస్తే - మిగతా3లో



## కూటమి ప్రభుత్వం రాకుంటే
# ఏపీ ఏమయ్యేదో?

- కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుంది
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- తాను ఎప్పుడూ రాష్ట్రం బాగుకోసమే ఆలోచిస్తా
- 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విధ్వంస పాలన చేసింది

**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి**

కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తాను ఎప్పుడూ రాష్ట్రం బాగుకోసమే ఆలోచిస్తానని, 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం విధ్వంస పాలన - మిగతా3లో



## ఇరాన్ ఎఫెక్ట్.. భారత్‌కు గ్యాస్ సిలిండర్ టెన్షన్!

- దేశీయ అవసరాలకు మన వద్ద 15-16 రోజుల వరకే రిజర్వ్‌లు ఉన్నట్లు సమాచారం.
- హార్మూజ్ జల సంధి మూత పడితే భారత్‌కు ఎల్‌పీజీ స్ట్రోక్ తగిలే ప్రమాదం
- వంట గ్యాస్ సరఫరాకు ఆటంకం కలిగే అవకాశముంది.
- దేశంలో 60 శాతం గ్యాస్ దిగుమతుల ద్వారానే వస్తోంది.

## రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను నాశనం చేశారు



- సుపరిపాలనలో తొలి అడుగు వేశాం
- విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్
- పాలనలో ప్రభుత్వ ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరం
- ఉద్యోగస్థులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర ఖచ్చితంగా సాధ్యం అవుతుంది
- గత వైసీపీ పాలకుల అహంకారం, అరాచకంతో 151సీట్లు 11కే పరిమితం అయ్యాయి

**విశ్వం వాయిస్ న్యూస్ అమరావతి**

సుపరిపాలనలో తొలి అడుగు వేశామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. పాలనలో ప్రభుత్వ ఉద్యోగస్తుల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. ప్రభుత్వ అధికారులు కూడా ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని సూచించారు. చాలా సమస్యలతో ప్రజలు అధికారుల దగ్గరకు వస్తారని.. వారిని ఆప్యాయంగా పలకరించి సమస్యల పరిష్కారం - మిగతా3లో



## 'రహస్య' చేతుల్లో.. ఖమేనీ భద్రత!

- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి.. ఎవరికీ తెలియని అత్యంత రహస్య, ఉన్నతస్థాయి విభాగం భద్రత కల్పిస్తున్నట్లు సమాచారం.
- ఇజ్రాయెల్ నిఘావర్గాలు ఇప్పటికే తమ ప్రభుత్వంలోని వివిధ స్థాయుల్లోకి చొరబడినట్లు ఇరాన్ అనుమానిస్తోంది.
- "ఇటువంటి పరిస్థితుల్లో శత్రువులకు ఎలాంటి అవకాశం లేకుండా ఉంచేందుకు.. ఎవరికీ తెలియని విభాగం ఆయన భద్రత బాధ్యతలు నిర్వహిస్తోంది.



## రెండేళ్లుగా 'పహల్గామ్' ముష్కరులు యాక్టివ్?

- భారత భద్రతా దళాలపై జరిగిన మూడు ప్రధాన దాడులలో పాల్గొన్నారనే అనుమానాలు
- పహల్గామ్ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదుల జాడను భద్రతా సంస్థలు సేకరించాయి.
- 2023 ప్రారంభం నుండి జమ్ముకశ్మీర్ అంతటా తమ కార్యకలాపాలు

## ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా
# వైఎస్సార్‌సీపీదే అధికారం

- పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి
- చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం కావడమే కాదు.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనమయ్యేలే చేశారు
- 'వైఎస్సార్సీపీలో క్రియాశీలక విభాగంలో ఉన్న మీ అందరి పాత్ర చాలా కీలకమైంది
- గతంలో మనకు అసెంబ్లీ ఎన్నికలకు మించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారు
- పంచాయతీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసేందుకు మీరంతా చొరవ తీసుకోవాలి
- రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే గ్రాస్ రూట్ లెవల్‌లో బలంగా ఉండాలి.



**విశ్వం వాయిస్ న్యూస్ తాడేపల్లి**

కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు, కక్షసాధింపు చర్యలు, వేధింపులు, రెడ్‌బుక్ రాజ్యాంగం ఇలా ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్సీపీ రికార్డు మెజార్టీలతో గెలుస్తుందని పార్టీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. - మిగతా3లో

# పొలిటికల్ గవర్నెన్స్‌తోనే అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

మార్చేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ వికసిత్ భారత్-2047 రూపొందించారు. మనం కూడా రాష్ట్రం కోసం స్వర్ణాంధ్ర విజన్-2047 రూపకల్పన చేశాం. ప్రజలు అధికారం ఇవ్వబట్టే ఈనాడు మనం ఇక్కడ సమావేశమయ్యాం. ఎన్నికల సమయంలో కూటమిని ప్రజలు ఆదరించి ఓట్లేయడంతో 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ఎన్డీయే విజయం సాధించింది. మాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకంతో ఈ విజయం సాధ్యమైంది. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజాప్రతినిధులపై ఉంది. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఎంత అభివృద్ధి జరుగుతుందో చేసి చూపిస్తున్నాం. కేంద్రం సహకారం లేకుంటే ఊపిరి కూడా పీల్చుకోలేని పరిస్థితి నెలకొంది. విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని కాపాడుతామని, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు మాటిచ్చాం. ఏడాదిలోనే అన్నీ చేశామని మేం చెప్పడం లేదు. కానీ ఊహించిన దానికంటే ఎక్కువే చేశాం. నేను 4వ సారి సీఎం అయ్యాను... పదవి నాకు కొత్త కాదు. కానీ క్లిష్టమైన సమయంలో ముఖ్యమంత్రి అయ్యాను. 1995లో కూడా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంగా ఉండి జీతాలివ్వలేని పరిస్థితి ఉన్నా ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపించాను. 2014లో రాష్ట్ర విభజన జరిగి కనీసం కూర్చోవడానికి కుర్చీ కూడా లేదు. బస్సులో ఉండి పాలన చేసి 13.5 శాతం గ్రోత్‌రేట్ సాధించాం. మన ప్రయాణం ఎక్కడ ప్రారంభమైంది, ఇప్పటి వరకు ఏం చేశాం... ఇంకా ఏం చేస్తామో సమీక్షించుకోవడానికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### సమన్వయంతో మూడు పార్టీలు ముందుకు

ఓటు విభజన జరగకూడదని నేను, పవన్ కళ్యాణ్ చెప్పాం. గెలుపు మా కోసం కాదు, రాష్ట్ర భవిష్యత్ కోసమని పిలుపునిచ్చి టీడీపీ, జనసేన, బీజేపీ ముందుకెళ్లాయి. అధికారంలో మూడు పార్టీలు మిళతమై ఉన్నా ఎక్కడా సమస్యలు లేకుండా ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నాం. దీనికి సహకారం అందిస్తోన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి, కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే ఏదైనా సాధ్యమవుతుంది. ప్రభుత్వ ఫలితాలు ప్రజలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. మనపై ఉన్న బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలంటే నిత్యం కొత్త విషయాలను గురించి తెలుసుకోవాలి, ప్రజల సమస్యల్ని అధ్యయనం చేయాలి, వారి అభీష్టం మేరకు మనం పని చేయాలని అధికార యంత్రాంగాన్ని, ప్రజాప్రతినిధులను కోరుతున్నా.' అని సీఎం అన్నారు.

### ఐదేళ్లు మూడు ముక్కలాటాడారు

'ప్రజలు పెట్టుకున్న ఆకాంక్షల నుంచి అభివృద్ధి దిశగా పయనిస్తున్నాం. కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆశలు చాలా ఉన్నాయి. కానీ మనకు అనేక ఇబ్బందులు కూడా ఉన్నాయి. అయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ఎన్డీయే కూటమి పని చేస్తోంది. సూపర్-6తో పాటు మరికొన్ని ఎన్నికల హామీలు ఇచ్చాం. వీటి అమలుపై సమీక్ష చేసుకుంటున్నాం. ఎన్నికల ముందు పార్టీలు హామీలు ఇస్తాయి. అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం, అధికార యంత్రాంగంపై వాటిని అమలు చేసే బాధ్యత ఉంటుంది. దీన్నే పొలిటికల్ గవర్నెన్స్ అంటారు. గత ప్రభుత్వం చేసిన విధ్వంసం వల్ల రాష్ట్రం నుంచి పెట్టుబడిదారులు వెళ్లిపోయారు. రాష్ట్రంపై పారిశ్రామిక వేత్తల్లో నమ్మకం పోయింది. యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారు. శాంతి భద్రతలు దెబ్బతీశారు. మూడ రాజధానుల అంటూ ఐదేళ్లు మూడు ముక్కలాడారు.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు విమర్శించారు.

### సంపద సృష్టిస్తేనే ఖర్చు చేసే హక్కు

పోలవరం ప్రాజెక్టు పూర్తైతే చాలావరకు సమస్యలు పరిష్కారమవుతుంది. ఏపీకి చాలా వరకు నీటి సమస్య తీరుతుంది. దక్షిణ భారతదేశంలో నీటి సౌలభ్యం అధికంగా ఉన్న రాష్ట్రం ఏపీ. నదుల అనుసంధానిస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది. కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి డయాఫ్రం వాల్ కొట్టుకుపోయేలా చేసింది. రాష్ట్రంలో పాలన ఉందా అనే అనుమానాన్ని కలిగించారు. ఎక్కడ చూసినా వేధింపులు, అణగదొక్కే దోరణిలే కనిపించాయి. పాలన ప్రజల కోసం చేయాలన్న ఆలోచనే కూడా నాటి పాలకులు చేయలేదు. ఒక ప్రణాళిక లేకుండా వ్యవహరించారు. రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. సంపద సృష్టించి ఆదాయం పెంచితే సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే అర్హత ఉంటుంది. ఆదాయం పెంచకుండా అప్పులు తెచ్చి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తానంటే ఎక్కడి నుంచి డబ్బులు వస్తాయి.? ఆదాయాన్ని పెంచుకుని అభివృద్ధి చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలి. గత ప్రభుత్వం చేసిన అప్పులు చూసి 2022-2023లో అప్పులు చేసే అవకాశం లేదని నీతి ఆయోగ్ రిపోర్టు కూడా ఇచ్చింది. తెచ్చిన అప్పులు చెల్లించాలి, అప్పులకు వడ్డీలు కట్టాలి...సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలి. అన్ని వ్యవస్థలను కుదేలు చేసి వెళ్లిపోయారు. ఒక్క మైనింగ్ శాఖలోనే రూ.10 వేల కోట్ల ఆదాయం పోయింది. ఒప్పందం చేసుకున్న సోలార్ విద్యుత్‌ను వాడకపోవడంతో రూ.9 వేల కోట్లను అపనంగా చెల్లించాల్సి వచ్చింది. నిధుల్ని ఇబ్బడిముబ్బడిగా దారిమళ్లించారు. కేంద్ర పథకాలకు వచ్చే నిధులను కూడా మళ్లించారు. సంక్షేమం సాధికారత, పెట్టుబడుల సాధన, సంపద సృష్టి, ఆదాయం పెంచడం.. ఈ నాలుగింటిని సమానంగా తీసుకెళ్తేనే ఆర్థిక వ్యవస్థ మనుగడ సాధిస్తుంది. కేంద్రంలో నరేంద్ర మోదీ సుస్థిర ఆర్థిక వ్యవస్థకు నాంది పలికారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు తలసరి ఆదాయాన్ని పెంచారు.

### పట్టుదలతో పనిచేసి ప్రజలకు న్యాయం చేయాలి

అధికారంలోకి రాగానే 4 కీలక హామీలపై సంతకాలు చేశాను. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంతకం పెట్టాను... వీటికి పరీక్షలు కూడా జరుగుతున్నాయి. గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని తెచ్చాం. మాకు ప్రజల నుంచి వచ్చే వినతుల్లో 80 శాతం రెవెన్యూవే ఉన్నాయి. పట్టుదలతో పని చేసి ఏడాదిలో అర్హులకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. పింఛన్లు దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా అందిస్తున్నాం. గత ప్రభుత్వం మూసేసిన అన్నక్యాంటీన్లను అధికారంలోకి రాగానే 203 ప్రారంభించాం. ఇప్పటివరకు 4 కోట్ల మందికి పైగా భోజనాలు అందించాం. రాష్ట్రానికి కేంద్రం సాయం అందిస్తోంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రం రూ.11,440 కోట్లు, రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ఇచ్చింది. అమరావతి పనులు చేపట్టి రాజధానిని పట్టాలెక్కించాం. పోలవరానికి రూ.12,500 కోట్లు అందించింది.. దీన్ని 2027కి పూర్తి చేసేలా లక్ష్యం విధించుకున్నాం. ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులకు రూ.5 వేల కోట్లు ఇచ్చింది. విశాఖ రైల్వేజోన్ పనులు కూడా సాగుతున్నాయి.' అని సీఎం వివరించారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

'ఎన్నికల ముందు చెప్పిన విధంగానే ఎంతమంది పిల్లలున్నా తల్లికివందనం ఇస్తామని చెప్పాం..అందరికీ డబ్బులు ఇచ్చాం. మహిళలకు ఉచిత బస్సును కూడా ఆగస్టు 15 నుంచి అమలు చేస్తాం. గౌడలకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. మత్స్యకార సేవలో భాగంగా ఒక్కో కుటుంబానికి రూ.20 వేలు వేట నిషేధ భృతిని అందించాం. 90 శాతం సబ్సిడీతో రైతులకు డ్రిప్ ఇస్తున్నాం. 20 లక్షల ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసేందుకు సంకల్పం తీసుకున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఏర్పాటు చేస్తున్నాం. 3 కిలో వాట్లకు బీసీలకు రూ.98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. దీన్ని పూర్తి చేసే బాధ్యత అధికారులు తీసుకోవాలి. చేనేతలకు మరమగ్గం ఉంటే 500 యూనిట్లు, మగ్గం ఉన్నవారికి 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. భోగాపురం విమానాశ్రయాన్ని శరవేగంగా పూర్తి చేస్తున్నాం. వచ్చే ఏడాదికి దీన్ని అందుబాటులోకి తెస్తాం. ఒకే ఏడాదిలో రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టాం. పోలవరం ఎడమ కాల్వను పూర్తి చేసి అనకాపల్లికి నీళ్లు అందిస్తాం. సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాం. రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు పూడ్చి పాత్ హెూల్ ఫ్రీ రోడ్లుగా మార్చాం. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. 33 పెట్టుబడి పాలసీలు తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం మన ఏపీయే. నియోజకవర్గాలకు పెట్టుబడులు తీసుకొచ్చే బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులు తీసుకోవాలి.

### కష్టాలు వెంటాడుతున్నా వృద్ధిరేటు సాధించాం

విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో నిర్మాణానికి కేంద్రం కూడా ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం 95 కేంద్ర ప్రాయోజిత పథకాలు రద్దు చేస్తే మనం అధికారంలోకి వచ్చాక 82 పథకాలు తిరిగి ప్రారంభించాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చాం. పెట్టుబడిదారుల నుంచి ఏ అభ్యర్థన వచ్చినా ఆలస్యం చేయకుండా అనుమతులు ఇచ్చి ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ల్యాండ్ రికార్డులను సరి చేయాలి.. అర్హులకు న్యాయం జరిగేలా చూడాలి.. ఎమ్మార్వోలు.. ఆర్డీవోలు ఇక్కడే ఉన్నారు.. దీన్ని కచ్చితంగా చేసి తీరాలి.

### గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదు

'గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణకు ఇబ్బంది ఉండదు. తెలుగు రాష్ట్రాలు బాగుపడాలంటే గోదావరి నీళ్లను రెండు రాష్ట్రాలు వాడుకోవాలి. 3000 టీఎంసీలు నీళ్లు వృధాగా సముద్రంలోకి పోతున్నాయి. ఇందులో కొంత మొత్తం వాడుకున్నా.. తెలుగు రాష్ట్రాలకు ఉపయోగకరంగా ఉంటుంది. ధాన్యం కొనుగోళ్లను గతానికంటే పెంచాం. పాడి రైతులకు గోకుల్ షెడ్లు ఇచ్చాం. హంద్రీనీవా కోసం రూ. 3800 కోట్లు ఖర్చు పెట్టాం. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల కోసం కొత్త పాలసీ తెచ్చాం. ఆక్వా రైతులకు పవర్ సబ్సిడీ ఇచ్చాం. అన్ని గ్రామాల్లో గ్రామసభలు పెట్టిన ఘనత పవన్ కళ్యాణ్‌కు దక్కింది. అన్ని స్కూళ్లల్లో మెగా పేరెంట్ టీచర్ల మీటింగులు పెట్టారు మంత్రి నారా లోకేష్. వైద్య రంగం అభివృద్ధికి పని చేస్తున్నాం. ప్రతి నియోజకవర్గంలో కనీసం 100 పడకల ఆస్పత్రుల నిర్మాణానికి చర్యలు.. దీనికి ఎమ్మెల్యేలు చొరవ తీసుకోవాలి. సంక్షేమ పథకాలు దీపం, తల్లికివందనం, పెన్షన్లు వంటివి అమలు చేస్తున్నాం. పీ-4 ద్వారా పేద కుటుంబాలను ఆదుకుంటున్నాం. ఇప్పటి వరకు 87,226 బంగారు కుటుంబాలను గుర్తించి వారి అభివృద్ధి బాధ్యతను 7,867 మంది మార్గదర్శకులకు అప్పజెప్పాం. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకే పీ-4 విధానం. పేదలను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వంతో పాటు.. సంపన్నులు తీసుకోవాలి. సమాజంలోని వనరులను ఉపయోగించుకుని అభివృద్ధి చెందిన వారు పేదలను ఆదుకునే బాధ్యత తీసుకోవాలి.

# రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను నాశనం చేశారు

-మొదటిపేజీ తరువాయి

కోసం కృషి చేయాలని చెప్పారు. ఉద్యోగస్థులు తలుచుకుంటే స్వర్ణాంధ్ర ఖచ్చితంగా సాధ్యం అవుతుందని అన్నారు. గత వైసీపీ పాలకుల అహంకారం, అరాచకంతో 151సీట్లు 11కే పరిమితం అయ్యాయని.. ఈ విషయాన్ని కూటమి నేతలు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాశనం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సుపరిపాలనలో తొలి అడుగు పేరిట' ఏడాది పాలనపై ఇవాళ(సోమవారం) ఏపీ సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లోకేష్ పాల్గొని మాట్లాడారు. ఐదేళ్ల పరిపాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చారని మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. మొన్నటి ఎన్నికల్లో నిజంగా గెలిచింది రాష్ట్ర ప్రజలేనని తెలిపారు. వైసీపీ హయాంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని చెప్పారు. వైసీపీ నేతలు ప్రజాసమస్యలను పట్టించుకోలేదని అన్నారు. గతంలో ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, అరెస్టులు, వేధింపులు ఉండేవని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని చెప్పారు. నియంత పాలన నుంచి ప్రజలకు నిజమైన స్వేచ్ఛ వచ్చిందని తెలిపారు. ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా ఎక్కువ మొత్తం పింఛన్లను తాము ఇస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం పేరుతో ఒకటో క్లాస్ నుంచి ఇంటర్ వరకు సాయం చేశామని తెలిపారు. ఇంకా చేయాల్సిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చాలా ఉన్నాయని ఒక్కొక్కటీ వరుసగా చేసుకుంటూ పోతున్నామని వివరించారు. అన్న క్యాంటీన్లు, ఉచిత గ్యాస్ అమలు చేస్తున్నామని వెల్లడించారు. మెగా డీఎస్సీ ద్వారా 16 వేల 347 పోస్టుల భర్తీ చేశామని ప్రకటించారు. భూములను కొట్టేయడానికి జగన్ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని గుర్తుచేశారు. పవన్ కల్యాణ్ నాయకత్వంలో పంచాయతీలకు మంచిరోజులు వచ్చాయని చెప్పారు మంత్రి నారా లోకేష్. పొగాకు, మామిడి,



మిర్చి రైతుల సమస్యలపై యుద్ధప్రాతిపదికన స్పందించామని మంత్రి నారా లోకేష్ అన్నారు. సీమలో హార్టికల్చర్, రెన్యువబుల్ ఎనర్జీ హచ్‌లు వచ్చాయని గుర్తుచేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అన్ని పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తున్నాయని తెలిపారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోందని చెప్పుకొచ్చారు. రాజకీయాలకు అతీతంగా విద్యాశాఖ ఉండాలని సూచించారు. గతంలో పుస్తకాల దగ్గర నుంచి అన్నింటిపైనా జగన్ బొమ్మలు ఉండేవని ఎద్దేవా చేశారు. రంగుల పిచ్చితో మొత్తం విద్యావ్యవస్థను నాశనం చేశారని ఫైర్ అయ్యారు. తాము అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు సన్నబియ్యం పెడుతున్నామని తెలిపారు. చిక్కీల దగ్గర నుంచి పుస్తకాల వరకు ఎక్కడా తమ ఫొటోలు లేవని స్పష్టం చేశారు. 9,800 పాఠశాలల్లో వన్ క్లాస్ వన్ టీచర్ విధానం తీసుకువచ్చామని తెలిపారు. ఉద్యోగుల కోసం జీవో 117 రద్దు చేశామని పేర్కొన్నారు మంత్రి నారా లోకేష్.ఏడాది పాలనలో అన్నీ సాధించామని తాము కాలర్ ఎగరేసి తిరగట్లేదని మంత్రి నారా లోకేష్ చెప్పారు. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందనే పట్టుదలతోనే ముందుకు వెళుతున్నామని అన్నారు. ఏడాది పాలనలో ఏం చేశారని ప్రశ్నించే వారికి మెజారిటీ హామీలు అమలు చేసి చూపామని గర్వంగా చెప్పగలమని.. ప్రజల్లో చిరునవ్వు తీసుకొచ్చామని చెప్పారు. జూన్ 4వ తేదీ ప్రజలు విజయం సాధించి ఏపీ చరిత్ర తిరగరాసిన రోజు అని గుర్తుచేశారు. గత ఐదేళ్ల విధ్వంస పాలనకు విముక్తి కలిగిన రోజు అని తెలిపారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి కృషి చేస్తున్నామని వెల్లడించారు మంత్రి నారా లోకేష్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పరుగులు పెడుతోందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఐదేళ్లలో సాధించలేనిది ఏడాదిలోనే సాధించి చూపామని అన్నారు. ఉద్యోగులే ప్రభుత్వానికి గుండెకాయ అని అభివర్ణించారు. ప్రజలకు చేరువగా వెళ్లి సేవలందించాలని కోరారు. దేవుడు కూడా అన్ని సమస్యలు తీర్చలేరని చెప్పారు. అవకాశం ఉన్నంత వరకూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం పెట్టిపోయిన బకాయిలను కూడా త్వరగా చెల్లిస్తున్నామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## కూటమి ప్రభుత్వం రాకుంటే ఏపీ ఏమయ్యేదో..?

-మొదటిపేజీ తరువాయి

చేసిందని తెలిపారు. ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. "వైకాపా పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. అధికారులు కూడా భయపడేవారు. ఆఖరికి చంద్రబాబును కూడా అనేక రకాలుగా వేధించారు. వైకాపా పాలన చూశాక ఏపీకి అసలు వెలుగు వస్తుందా? అని అనుకున్నా. కూటమి ప్రభుత్వం రాకుంటే ఏపీ ఏమయ్యేదో అనిపించింది. కుటుంబ సభ్యులతో సహా మమ్మల్ని అనేక ఇబ్బందులు పెట్టారు. సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో అందరం ముందుకొచ్చాం. మా పోరాటాన్ని ప్రజలు గుర్తించి మాకు అండగా నిలిచారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి అండగా ఉన్నారు. కుదేలైన ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిన పెడుతున్నారు. ఏడాది కాలంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టాం. వైకాపా ప్రభుత్వం ,ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది. గ్రామపంచాయతీలకు ఇచ్చే నిధులు పెంచాం. పల్లెపండగ ద్వారా గ్రామీణ రోడ్లకు మహర్దశ తెచ్చాం. వైకాపా నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలే ఇప్పుడూ చేస్తున్నారు. గొంతులు కోస్తామనే బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. వైకాపాకి ప్రతిపక్షానికి కావాల్సిన సంఖ్య కూడా లేదు. ప్రతిపక్ష హెూదా దక్కని వైకాపా వైఖరిలో ఏ మాత్రం మార్పు రాలేదు. శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదు. మేం చట్టబద్ధంగా వ్యవహరించాలి కాబట్టి పద్ధతిగా ఉంటున్నాం. ఎన్నో దెబ్బలు తిని, ఇక్కడి వరకు వచ్చాం. పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం. ప్రజల్లో భయాందోళన కలిగించాలని చూస్తే సహించం" అని పవన్ హెచ్చరించారు.

## 'ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్‌సీపీదే అధికారం'

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం ప్రజల్లో ఇదే చర్చ జరుగుతోందన్నారు సజ్జల. చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలం కావడమే కాదు.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనమయ్యేలే చేశారని సజ్జల విమర్శించారు. వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగిన 'పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సజ్జల మాట్లాడారు. 'వైఎస్సార్సీపీలో క్రియాశీలక విభాగంలో ఉన్న మీ అందరి పాత్ర చాలా కీలకమైంది, గతంలో మనకు అసెంబ్లీ ఎన్నికలకు మించి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారు, అందరూ సమిష్టిగా పనిచేయడం వల్ల అరుదైన విజయం సాధించాం, పంచాయతీరాజ్ విభాగంను బలోపేతం చేయాలని జగన్ గారు చెప్పారు, మీ విభాగం బలోపేతం అయినప్పుడే మనకు స్థానిక సంస్థల్లో బలంగా ఉండగలుగుతాం, ప్రజలకు, పార్టీకి ఉపయోగపడేలా మీ నాయకత్వం పటిష్టం కావాలి. ఇందులో భాగంగానే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నాం. పంచాయతీ రాజ్ చట్టాన్ని బలోపేతం చేసేందుకు మీరంతా చొరవ తీసుకో వాలి. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే గ్రాస్ రూట్ లెవల్‌లో బలంగా ఉండాలి. కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు, కక్షసాధింపు చర్యలు, వేధింపులు, రెడ్‌బుక్ రాజ్యాంగం ఇలా ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినా ఏపీలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్సీపీ రికార్డు మెజార్టీలతో గెలుస్తుంది, ప్రజల్లో, పార్టీ క్యాడర్ లో ఇదే చర్చ జరుగుతోంది. చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలుచేయడం లేదు, లా అండ్ ఆర్డర్ పూర్తిగా నాశనం అయింది, సామాన్యులు కూడా బలవుతున్నారు, గవర్నెన్స్ పూర్తిగా భ్రష్టుపట్టింది, మళ్ళీ గెలవలేమన్న భయంతో కూటమి నేతలు ఎవరి స్థాయిలో వారు అడ్డంగా దోచుకుంటున్నారు, ఈ ఏడాదిలో 1.67 లక్షల కోట్ల అప్పులు చేసింది కూటమి ప్రభుత్వం, అమరావతిలో 40 వేల ఎకరాలు చాలవన్నట్లు మరో 40 వేల ఎకరాల భూములు లాక్కునే ప్రయత్నం జరుగుతోంది. మొబిలైజేషన్ అడ్వాన్స్ పేరుతో దోపిడీ నేరుగా పదిశాతం కమిషన్ తీసుకుంటున్నారు, వేలకోట్లు దోచుకోవడం లక్ష్యం, ప్రజల ఆకాంక్షలు, కోరికలతో సంబంధం లేకుండా పాలన సాగుతోంది, కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలుపై ప్రజలే నిలదీసేలా మన కార్యాచరణ ఉండాలి, అందుకు ప్రజలను అప్రమత్తం చేద్దాం. ప్రజలను చైతన్యం చేయడానికి అవసరమైన కార్యక్రమాలు మనం నిరంతరం చేయాలి, క్షేత్రస్థాయి వరకు మనం బలోపేతం కావాలి, అందుకే వివిధ విభాగాలతో సమావేశాలు జరుపుతున్నాం, కమిటీలు అన్నీ పూర్తి చేయాలి, మన కమిటీలు అన్నీ పూర్తయితే వైఎస్సార్‌సీపీ క్రియాశీలక సైన్యంగా 18 లక్షల మంది సిద్ధమవుతారు. టెక్నాలజీని ఉపయోగించుకుని మన వాయిస్ బలంగా ప్రజల్లోకి తీసుకెళదాం. మన శక్తిసామర్థ్యా లు జగన్‌ను మరోసారి సీఎంగా చేసుకునేందుకు, పార్టీని బలోపేతం చేసుకునేందుకు వినియోగిద్దాం' అని సజ్జల సూచించారు.

### ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం..

మన పంచాయతీ రాజ్ విభాగం అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని వైఎస్సార్‌సీపీ పంచాయ తీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. 'ఉపాధి హామీ నిధుల దోపిడీని అడ్డుకుందాం. కూటమి నేతలు అడ్డగోలుగా దోచుకుంటు న్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్సీపీ గెలుపును అడ్డుకునేందుకు కూటమి నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు, వాటిని ధీటుగా ఎదుర్కొందాం. స్థానిక సంస్థల్లో మన ఉనికిని చాటి చెబుదాం. అనేక అంశాలపై మన విభాగంలో క్రియాశీలకంగా ఉన్నవారంతా ఎప్పటికప్పుడు స్పందించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం' అని పిలుపునిచ్చారు.

## జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తుడు

-మొదటిపేజీ తరువాయి

బతికేవారని హెూంమంత్రి అనిత అన్నారు. దళితుడు జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. జగన్‌కు రాజకీయ లబ్ధి తప్పించి మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఇద్దరు చనిపోయినా పర్యటన కొనసాగించారని ఫైర్ అయ్యారు. బెట్టింగ్‌లో అప్పులపాలై చనిపోయిన వ్యక్తికి విగ్రహం పెట్టించారని చెప్పుకొచ్చారు. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా జగన్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జగన్‌కు ఇంకా సీఎం కుర్చీలో కూర్చోవాలనే దురాశ ఉందని చెప్పారు. జగన్ వాహనం కిందపడే సింగయ్య నలిగిపోయినట్లు వీడియో ఉందని అన్నారు. సింగయ్య మృతిని వైసీపీ నేతలు నిస్సిగ్గుగా సమర్థిస్తున్నారని.. చనిపోయింది తమ పార్టీ కార్యకర్తేగా అని కొంతమంది నేతలు అంటున్నారని తెలిపారు. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో జగన్ ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. జగన్ కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు హెూంమంత్రి అనిత.

హింసను జగన్ సమర్థించుకుంటున్నారు

నాయకులు అనే వారు ఎంతో బాధ్యతగా ఉండాలి. పరిస్థితులు జగన్ వచ్చాక ఇంతగా దిగజారిపోయాయా అనిపిస్తోంది. హింసను చేస్తూ దాన్ని జగన్ సమర్థించుకుంటున్నారు. పొదిలిలో వైసీపీ అరాచకం చూశాం... ఆ వెంటనే రెంటపల్లె వెళ్తాం అన్నారు. వెంటనే మేము నోటీస్ ఇచ్చాం. ఇంతమందితోనే వెళ్లాలని చెప్పాం. పరామర్శకు వెళ్లే వ్యక్తి రోడ్ షో చేశారు. జగన్ నిర్లక్ష్యం కారణంగా సింగయ్య, రెడ్డి అనే వాళ్లు చనిపోయారు. అప్పటికీ కూడా ఇంకా సమర్థించుకోవడం దారుణం. ఆ వీడియో మార్ఫింగ్ అని కూడా ఫ్యాన్ పార్టీ నేతలు అంటున్నారు. ఇంత దారుణమా. మంత్రి నారా లోకేష్ పరామర్శకు వెళ్తే ఫొటో కూడా ఇవ్వరు... అది ఆయన రాజకీయ పరిణతి. మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌కి బాధ్యత లేదా. వైసీపీ కార్యకర్త పేరుతో ఒక చేత్తో గొడ్డలి.. మరో చేత్తో వైసీపీ జెండా పట్టుకుంటారు. కార్యకర్త ప్రదర్శించిన ప్లకార్డులు సినిమా డైలాగ్‌లు తప్పేముందని జగన్ సమర్థిస్తారా. సినిమాలో చెప్పిన డైలాగ్‌లు బయట నిజం చేస్తాం అంటే ఎలా. పరామర్శకు వెళ్లే వ్యక్తికి 7గంటల పాటు రోడ్ షో అవసరమా? పరామర్శను బలప్రదర్శనగా మార్చుకుంటారా? జగన్, అతని మనుషులు రాజకీయాలను దిగజారుస్తున్నారు. మానవత్వం లేకుండా హింసను ప్రేరేపిస్తున్న రాజకీయ నాయకులను ఏమనాలో కూడా అర్థం కావట్లేదు. సమాజంలో జగన్ లాంటి మనుషులు ఉండటం అవసరమా అని ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయాలి' అని హెూంమంత్రి అనిత కోరారు. జగన్ నంగనాచిలా ఇంట్లో కూర్చుని అసత్య ట్వీట్‌లు పెడితే ప్రజలు నమ్మేస్తారనుకుంటున్నాడా.? కార్యకర్తలు ఉన్నాడులా తన వద్దకు రావాలని జగన్ కోరుకుంటున్నాడు. అందుకనుగుణంగా పోలీసు

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం 24 జూన్ 2025

3

www.viswam voice.com


# హిందు ధర్మ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మన సంస్కృతి సంప్రదాయాలను, ఆలయ వ్యవస్థ గొప్పతనాన్ని భావితరాలకు అందిస్తూ హిందు ధర్మాన్ని రక్షించుకోవాలనే ధృడ సంకల్పంతో కొంతమూరు షణ్ముఖ పీఠం పీఠాధిపతి స్కంధస్వామి స్థాపించిన ఆలయాలు హిందూ ధర్మ పరిరక్షణ సమితిలో అందరూ భాగస్వాములు కావాలని పలువురు స్వామిజీలు, ఆధ్యాత్మిక వేత్తలు పిలుపునిచ్చారు. కొంతమూరు షణ్ముఖ పీఠంలో ఆదివారం ఆలయాలు హిందూ ధర్మ పరిరక్షణ సమితి అధికారికంగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పూజ్య ఆధ్యాత్మిక గురువులు అమరావతి తాళ్లాయపాలెం శైవక్షేత్ర పీఠాధిపతి శివ స్వామిజీ, అడ్డతీగల పవనగిరి క్షేత్రాధిపతి తణుకు వెంకట్రామయ్య, మురమళ్ల శ్రీ విజయదుర్గా పీఠం ఆస్థాన సిద్ధాంతి బాణాల దుర్గా వరప్రసాదాచార్యులు, హైదరాబాద్ బాల త్రిపుర సుందరి పీఠం గురువు కృష్ణమోహన్ స్వామి, కొంతమూరు సదానంద ఆశ్రమ నిర్వాహకులు సివిఎస్ సుబ్రహ్మణ్యం, కంటిపూడి గ్రూప్స్ అధినేత కంటిపూడి సర్వారాయుడు, ఆడిటర్ పివిఎస్ కృష్ణారావు, మహాసందేశ్ ఆఫ్ ది ట్రస్ట్ చైర్మన్ జె.సత్య శ్రీనివాస్, బీజేపీ రాజమండ్రి రూరల్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల శ్రీధర్, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ అనుసూరి



పద్మలత, హిందు ధర్మ రక్షా సమితి రాష్ట్ర అధ్యక్షుడు చేదులూరి గురవయ్య తదితరులు ముఖ్య అతిథిలుగా విచ్చేసారు. వారు మాట్లాడుతూ ఆలయాలను, హిందు ధర్మ పరిరక్షణను ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ధర్మాన్ని నమ్మి ఆచరించినా, విశ్వసించినా అన్ని ధర్మమే ఇస్తుందన్నారు. దూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాల పరిరక్షణకు కూడా అందరూ ముందుకు రావాలని ఆకాంక్షించారు. క్షేత్రస్థాయిలో గో సంరక్షణ కేంద్రాల ఏర్పాటు, హిందువులు, దేవాలయాలపై జరుగుతున్న దాడుల దృష్ట్యా ప్రతీ హిందువు తనకు ఉన్న హక్కుల గురించి పూర్తిగా తెలుసుకుని సరైన రీతిలో వాటిని ఎదుర్కొనే రీతిలో చైతన్యం తేవడమే సమితి ప్రధాన లక్ష్యమని తెలిపారు. పూర్వ గురుకుల విద్యా విధానం అమలు చేస్తూ పునర్ ప్రారంభించాలని, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఖజానా నుంచి ఈ కార్యక్రమాలను ప్రారంభించేలా ప్రభుత్వం జిఓ జారీచేయాలని డిమాండ్ చేసారు. ప్రతీ కుటుంబం నుంచి ఒక వ్యక్తిని ధర్మ రక్షకునిగా తయారు చేయాలని సూచించారు. ఈ సమితికి వ్యవస్థాపక అధ్యక్షులుగా స్కంధ స్వామి వ్యవహరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో షణ్ముఖ సేన పడాల వీరారెడ్డి, కుంచే సూర్య ప్రకాష్, ఎన్‌బి సుబ్రహ్మణ్యం, ఉదయ్‌కుమార్, సూర్య వరప్రసాద్ రెడ్డి, వడ్డి రామకృష్ణ, స్కంధ సేన, నారీ శక్తి సేన సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం దేవాలయాల నిత్య పూజలకు అవసరమైన కిట్లను అందచేసారు.

# కదంతొక్కిన యువజన, విద్యార్థి, నిరుద్యోగ యువత

**నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారు**

**జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో యువతపోరు**

**వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**

**జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో భారీగా తరలివచ్చిన యువజనులు**

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యువతకు 20 లక్షల ఉద్యోగాలు తక్షణం కల్పించాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తీవ్రతరం చేస్తామని వైసీపీ యువజన విభాగం నాయకుడు జక్కంపూడి గణేష్ హెచ్చరించారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం విద్యార్థి నిరుద్యోగ యువతతో బొమ్మూరు లోని తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం జరిగింది.యువ నాయకుడు జక్కంపూడి గణేష్ ఆధ్వర్యంలో భారీగా వైసీపీ



శ్రేణులు,యువజన విద్యార్థి నిరుద్యోగ యువత తరలివచ్చి ఆముట్టడి కార్యక్రమం విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ చంద్రబాబు 2014 లో అధికారంలోకి వచ్చినప్పుడు కూడా నిరుద్యోగ యువతకు రూ.2 వేలు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు.2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, లేదంటే నిరుద్యోగ భృతి నెలకు రూ.3 వేలు చెల్లిస్తామని వాగ్దానం చేసి ఏడాది అయినా హామీలను అమలు చేయడం లేదని ఆయన ధ్వజమెత్తారు. అందుకే ఇప్పుడు ప్రజలు, యువత జగన్ అంటే నమ్మకం, చంద్రబాబు అంటే మోసానికి ప్రతిరూపం అని తెలుసుకుంటున్నారని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఇంతవరకు సరిగా అమలు చేయలేదని కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను మోసం చేస్తోందని ఆయన తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరుద్యోగులకు వెంటనే నిరుద్యోగ భృతి ఏడాది బకాయితో కలిపి మొత్తం చెల్లించాలని గణేష్ డిమాండ్ చేశారు.లేకుంటే ప్రజలు నిరుద్యోగ యువతతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జక్కంపూడి గణేష్ హెచ్చరించారు.ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు యువజనులు కూటమి ప్రభుత్వం డౌన్ డౌన్ అని జక్కంపూడి జిందాబాద్ అని నినాదాలు చేశారు.అనంతరం జక్కంపూడి గణేష్,ఇతర నాయకులు కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వానికి అందచేయాలని ఒక వినతిపత్రం సమర్పించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు,వైసీపీ నాయకులు డాక్టర్ గూడూరి శ్రీనివాస్,గిరజాల బాబు,చందన నాగేశ్వర్,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే చిన్ని,ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరఘాట్‌లో అధ్వాన్న పరిస్థితులు

- నది పూర్తిగా కలుషితం అవుతోంది
- కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవాలి
- భక్తులు పుణ్యస్నానం చేయాలంటే రోగాలు వస్తాయి అనే భయం
- ఎంఎల్‌డి నీటి శుద్ధి ప్లాంట్ త్వరగా పూర్తి చేయాలి
- పుష్కరఘాట్‌ను శుభ్రం చేసిన గోదావరి పరిరక్షణ సమితి..
- అధ్యక్షుడు టీ.కే నేతృత్వంలో చెత్త, వ్యర్థాలు తొలగింపు..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గోదావరి పుష్కర ఘాట్‌లో అధ్వాన్న పరిస్థితులు నెలకొన్నాయని, భక్తులు పుణ్యస్నానం చేయాలంటే అన్ని రకాల రోగాలు తెచ్చుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయని రాజమహేంద్రి గోదావరి పరిరక్షణ సమితి అధ్యక్షుడు టీకే విశ్వేశ్వరరెడ్డి ఆందోళన వ్యక్తం చేసారు. 2027 జూలై 23 నుంచి గోదావరి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో పుష్కరాల రేవులో భారీ ఎత్తున నాచు, ప్లాస్టిక్, చెత్తా చెదారం పేరుకుని పోతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. గోదావరి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పుష్కరాల రేవు వద్ద పరిశుభ్రతా కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రత్యేకంగా పడవలు ఏర్పాటు చేసుకుని నదిలో పేరుకుని పోయిన నాచు, చెత్తను తొలగించారు. ఈ



సందర్భంగా టీకే విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ 95 కోట్ల రూపాయలతో హుకుంపేట వద్ద 65 ఎంఎల్‌డి నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణం జరుగుతోందని, ఇప్పటివరకు 50 శాతం మాత్రమే పనులు పూర్తయ్యాయన్నారు. నగరంలోని ఆసుపత్రులు, హోటల్స్, పరిశ్రమలు ఇతర సంస్థల నుంచి వస్తున్న వ్యర్థాలన్ని గోదావరిలోనే కలిపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రస్తుతం 55 ఎంఎల్‌డి వ్యర్థాలను శుద్ధి చేయకుండానే మళ్లీ గోదావరిలోనే కలిపేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. గోదావరి నది పూర్తిగా కలుషితం అవుతోంది, కార్పొరేషన్ కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీటిని ప్రజలందరూ తప్పనిసరిగా కాచి వడకట్టుకుని తాగాలని సూచించారు. మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు 100 కోట్ల రూపాయల నిధులు అఖండ గోదావరి ప్రాజెక్టుకు వచ్చేస్తున్నాయని చెబుతున్నారని, ముందుగా ప్రజలు పుష్కరఘాట్‌లో పుణ్య స్నానం చేసేందుకు పరిశుభ్రమైన నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఒకసారి గోదావరి నదిలో పరిస్థితిలో పరిశీలన చేయాలని, పురుగులు, చెత్త చెదారం కూడా చాలా ప్రమాదకరంగా వ్యాపిస్తున్నాయన్నారు. గోదావరి పుష్కరాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నీటిలోనే స్నానం చేస్తారా అని ప్రశ్నించారు. మున్సిపల్ కమీషనర్, హెల్త్ ఆఫీసర్, ఎస్‌ఇ ఇతర అధికారులు రేవులను అసలు పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు ఇలాగే వ్యవహరిస్తే గోదావరి పుష్కరాలు అట్టర్ ఫ్లాఫ్ కావడం ఖాయమని ఎద్దేవా చేసారు. కార్యక్రమంలో సమితి సభ్యులు సిహెచ్‌ఎస్ వీరభద్రరావు, ఎస్‌వివి రెడ్డి, ఎన్.అప్పారావు, ఎంఆర్‌ల్ శర్మ, పి.రాంబాబు, కెఎస్ పట్నాయక్, ఆజాద్ రాజు,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## బూరుగుపూడి గేదెల బాధితుడికి బత్తుల 50 వేలు ఆర్థిక సహాయం.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండలం బూరుగుపూడి అడపా వీరన్నకు చెందిన మూడులక్షల రూపాయలు విలువచేసే మూడు గేదెలను ఇటీవల ఆర్టీసీ ఢీకొనగా మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. బాధితుడు అడపా వీరన్నను రాజానగరం శాసనసభలు బలరామకృష్ణ పరామర్శించి, ఆర్టీసీ తరపున 80వేలు, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ 50వేల రూపాయలు ఇవ్వడానికి బాధితుడికి భరోసా కల్పించారు. సోమవారం శాసనసభ్యులు బత్తుల సతీమణి వెంకటలక్ష్మి వీరన్న పరామర్శించి, ఆర్టీసీ వారి ఇచ్చిన 80 వేల రూపాయలతో పాటు బలరామకృష్ణ 50 వేల రూపాయలు వెరసి లక్ష 30వేల రూపాయలు వీరన్న కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మేడిశెట్టి శివరాం, అడ్డాల శ్రీను, అడపా శ్రీనివాస్, ముక్క రాంబాబు, బదిరెడ్డి దొర, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు బాధితులకు బాసటగా నిలవాలి- బత్తుల.

**- ప్రెస్ క్లబ్ కు లక్ష రూపాయలు చేయూత.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** పాత్రికేయులు సమాజంలో జరుగుతున్న అక్రమాలను వెలుగు తీసి బాధితులకు బాసటగా నిలవాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి నా సేన కోసం- నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి శ్రీలక్ష్మీ నరసింహ ప్రెస్ క్లబ్ ను సందర్శించి, పాత్రికేయులకు లక్ష రూపాయల నగదు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాత్రికేయులు పార్టీలకు, కులమతాలకు అతీతంగా సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై బాధితుల తరపున పోరాడి వారికి న్యాయం చేయాలన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సమాజ శ్రేయస్సు కోసం కత్తి కన్నా, కలం గొప్పదన్న స్ఫూర్తితో అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. పాత్రికేయులు “ఓం శివశక్తి పీఠం”లోని ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు బత్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన సేవ కార్యక్రమాలకు మంచి తోడ్పాటు ఇచ్చారని, మీ సహాయ సహకారాలు మరువలేనివి అన్నారు. త్వరలో ప్రెస్ క్లబ్ నిర్మాణానికి, పాత్రికేయు ఇళ్ల స్థలాలకు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అనంతరం పాత్రికేయులు నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అడ్డాల శ్రీను, మేడిశెట్టి శివరాం, బదిరెడ్డి దొర, అడపా శ్రీనివాస్, ఎర్రంశెట్టి పోలారావు, ముక్క రాంబాబు, కటకం చలం, జన సైనికులు, ప్రెస్ క్లబ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 18 మందికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**- విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం**

**- శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సిటీలో ఇంతవరకు 128 మందికి రూ.కోటి 74 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందచేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఇప్పుడు 18 మందికి ఎల్ ఓ సి తో కలిపి సుమారు రూ. 18 లక్షలు ఇస్తున్నామని ఆయన తెలిపారు. మొత్తం 146 మందికి రూ. కోటి 92 లక్షలు అందించినట్టు తెలిపారు. 42 ఫైళ్ళు పెండింగ్ లో ఉన్నాయని, వారికి త్వరలో చెక్కుల పంపిణీ చేస్తామనీ ఆయన చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాజమండ్రిలో ఒక్కరికి కూడా సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షలాది మందికి కూటమి ప్రభుత్వం సహకారాన్ని అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని వారికి సీఎం సహాయ నిధి ద్వారా ఇలా ఆర్థిక సహాయం అందేలా తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కూటమి



ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ అమలు చేయడం జరుగుతుందన్నారు. కూటమి పాలనలో మహిళలకు రక్షణ, భద్రత కల్పిస్తున్నామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వై శ్రీను, వర్రే శ్రీనివాస్, యిన్నమూరి దీపు, రెడ్డి మనేశ్వరరావు, బుడ్డిగ రాధా, తవ్వా రాజా, నల్లం శ్రీను, బుడ్డిగ రవి, ఉప్పులూరి జానకి రామయ్య, నిమ్మలపూడి గోవింద్, మాటూరి రంగారావు, కడలి రామకృష్ణ, కిలపర్తి శ్రీను, శెట్టి జగదీష్, నల్లం ఆనంద్, కోసూరి చండిప్రియ, జక్కంపూడి అర్జున్, అగురు ధన్ రాజ్, మొకమాటి సత్యనారాయణ, మళ్ల వెంకట రాజు, సలాది ఆనంద్, మహబూబ్ ఖాన్, చింతపల్లి నాని, ముద్రగడ జయరామ్, కందికొండ అనంత్, దుత్తరపు గంగాధర్, కానేటి ప్రభుదాస్, ఆడారి లక్ష్మీ నారాయణ, కొల్లి నాని, బేసరి చిన్ని, అజ్జరపు రమేష్, బాషా బిమ్రా, ఉమా మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను నట్టేట ముంచింది

**- వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరేచిన్ని**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇది మంచి ప్రయత్నం కాదని ముంచే ప్రభుత్వం అని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరే చిన్ని విమర్శించారు.సోమవారం బొమ్మూరు కలెక్టరేట్ వద్ద జరిగిన యువతపోరు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధార్థ బైరెడ్డి పిలుపు



మేరకు నిర్వహించిన యువతపోరు కార్యక్రమానికి యువతనుంచి మంచి స్పందన లభించిందని అన్నారు.తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ ను వెయ్యిమందితో ముట్టడించామని ఆయన చెప్పారు.కూటమి అధికారంలోకి వచ్చిఏడాది అయినా ఫీజు రీయింబర్స్మెంట్ లేదని, నిరుద్యోగ భృతి ఇవ్వడం లేదని, ఉద్యోగాల కల్పన మిధ్యగా మారిందని ఆరే చిన్ని మండిపడ్డారు.కూటమి ప్రజావ్యతిరేక పాలనకు నిరసన తెలియచేస్తున్న వైసీపీ నాయకులు కార్యకర్తలపై కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు.20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని అంతవరకు ,రూ.3 వేల నిరుద్యోగ భృతి చెల్లించాలని ఆరే చిన్ని డిమాండ్ చేశారు.మైనారిటీ నాయకుడు ఆరీఫ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయకపోతే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# ప్రైవేటు విద్యాసంస్థల్లో పేదలకు 25 శాతం సీట్లు కేటాయించాలి

## విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడాలి.. - ఫెస్పా జిల్లా అధ్యక్షుడు కొమ్ము సత్తిబాబు డిమాండ్

## జిల్లా కలెక్టరేట్ వద్ద తల్లిదండ్రులు, విద్యార్థులతో నిరసన ప్రదర్శన, ధర్నా

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఉచిత విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు,కార్పొరేట్ స్కూళ్ళలో పేద విద్యార్థులకు ఉచితంగా 25 శాతం సీట్లు తప్పని సరిగా ఇవ్వాలని,కాని అనేక పాఠశాలల యాజమాన్యాలు ఈ నిబంధన సక్రమంగా అమలు చేయడం లేదని ఉచిత విద్య విద్యార్థి, తల్లిదండ్రుల సంఘం (ఫెస్పా) జిల్లా అధ్యక్షుడు కొమ్ము సత్తిబాబు విమర్శించారు.ఈ సీట్లు సక్రమంగా కేటాయించేలా చర్యలు చేపట్టాల్సిన విద్యాశాఖ అధికారులు పాఠశాలల యాజమాన్యాల కొమ్ము కాస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులకు అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీట్లు పొందిన విద్యార్థులను, తలిదండ్రులను ఆయా పాఠశాలల యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు.25 శాతం సీట్లు తప్పనిసరిగా కేటాయించేలా కలెక్టర్ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.సోమవారం బొమ్మూరు కలెక్టరేట్ వద్ద ఫెస్పా ఆధ్వర్యంలో తల్లిదండ్రులు, విద్యార్థులతో నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా కొమ్ము సత్తిబాబు మాట్లాడుతూ ఉచిత విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యాశాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.లేకుంటే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఫెస్పా కార్యదర్శి సుధీర్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల్లో 25 శాతం ఉచిత సీట్లు కచ్చితంగా ఇచ్చేలా ఉన్నతాధికారులు, ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.విద్యార్థి



తల్లి శిరీష మాట్లాడుతూ గత ఏడాది తన కుమార్తె శ్రీజకు మండపేట నారాయణ పాఠశాలలో సీటు ఇచ్చారని,కాని రిజిస్టర్ లో ఆమె పేరు లేకపోవడంతో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన తల్లికి వందనం నగదు తమకు జమ కాలేదని వాపోయారు.పాఠశాల నిర్వాహకులు, విద్యాశాఖ అధికారుల నిర్వాకం వల్ల తనలాంటి ఎంతోమంది తల్లిదండ్రులు,విద్యార్థులు విద్యా సంవత్సరం నష్ట పోతున్నారని శిరీష చెప్పారు. కలెక్టర్ , ప్రభుత్వం ఈ విషయంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలకు సరైన సూచన చేయాలని ఆమె కోరారు.అనంతరం కొమ్ము సత్తిబాబు ఆధ్వర్యంలో వారంతా కలెక్టర్ కార్యాలయంలో ఒక వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఉచిత విద్యా విద్యార్థుల తల్లిదండ్రుల సంఘ నాయకులు సెక్రెటరీ ఏ సుధీర్ బాబు, వైస్ ప్రెసిడెంట్ నాగేష్ , చీఫ్ అడ్వైజర్ పి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ భాస్కర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్ మరియు బాబ్జి , ట్రెజరర్ దేవి, తేజస్విని, కోఆర్డినేటర్ వినోద్ ,ఎగ్జిక్యూటివ్ కమిటీ గణేష్ మరియు రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

**న్యాయం కోసం కలెక్టరేట్ ని ఆశ్రయించిన %=జు 12 1 జ% విద్యార్థుల తల్లిదండ్రులు**

ప్రైవేట్ స్కూల్ల అక్రమాన్ని అన్యాయాన్ని ప్రశ్నిస్తూ వారికి వత్తాసు పలుకుతున్న ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ వద్దకు వందలాదిగా తల్లిదండ్రులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించడమే కాకుండా ఈ ప్రైవేట్ స్కూల్ల యాజమాన్యాలు చేస్తున్న దురాగతాలను విద్యాశాఖ మంత్రి లోకేష్ గారికి మరియు విద్యాశాఖ కమిషనర్ శ్రీ కోన శసీధర్ గారికి కూడా చేరవేయాలని కోరారు. అంతేకాకుండా జిల్లాలో ఏవైతే స్కూళ్ళు విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నాయో, అదేవిధంగా బాలహక్కుల పరిరక్షణకు విఘాతం కలుగచేస్తున్నాయో సీట్లు ఇవ్వకుండా నిరాకరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న స్కూలుపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని పిల్లలందరికీ సజావుగా అడ్మిషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉచిత విద్యా విద్యార్థుల తల్లిదండ్రుల సంఘ నాయకులు సెక్రెటరీ ఏ సుధీర్ బాబు, వైస్ ప్రెసిడెంట్ నాగేష్ , చీఫ్ అడ్వైజర్ పి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ భాస్కర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్ మరియు బాబ్జి , ట్రెజరర్ శ్రీమతి దేవి మరియు తేజస్విని, కోఆర్డినేటర్ వినోద్ , ఎగ్జిక్యూటివ్ కమిటీ గణేష్ మరియు రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర విజయవంతం

## కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడి దారులు

## మతిస్థిమితం లేని వైసీపీ నాయకులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి : నగర ఎంఎల్ఏ ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్** రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న పారిశ్రామికులు, పెట్టుబడిదారులను భయభ్రాంతులకు గురి చేసేలా వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి దురుద్దేశంతో, కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ధ్వజమెత్తారు. గోదావరి గట్టున ఉన్న వైఎంవిఎ హాలులో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పరామర్శల పేరుతో జగన్ రాష్ట్ర ప్రజలను భయపెట్టేలా ప్రవర్తిస్తున్నారని, వైసీపీ అధికారంలోకి రాగానే రప్పా రప్పా తలలు నరుకుతామని అనడంలో వారి ఉద్దేశ్యం ఏమిటని ప్రశ్నించారు. పైగా ఆ వ్యాఖ్యలను జగన్ ఖండించకుండా పుష్పా సినిమా డైలాగులు అని వెటకారంగా చెప్పడం తగదని ఆయన హితవు పలికారు. అధికారంలో ఉన్న ఐదేళ్ళు రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ, పెట్టుబడులు తీసుకురాని జగన్ ఇప్పుడు కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో వస్తున్న పెట్టుబడిదారులను ఉద్దేశ పూర్వకంగా భయపెట్టాలని పర్యాటనల పేరుతో బలప్రదర్శనలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుదని ఆయన హెచ్చరించారు. జగన్



తన వాహనం కిందపడి నలిగిపోతున్న సింగయ్య అనే కార్యకర్తను పట్టించుకోకుండా వాహనం ముందుకు పోనిచ్చారంటే అతనికి మానవత్వం లేదని అర్థమవుతుందన్నారు. గతంలో రాజమండ్రికి చెందిన వైసీపీ నాయకుడు అతని పుట్టినరోజున వాహనం వేగంగా నడిపి ఒకరి చావుకు కారణమయ్యాడని, ఆనాడు అధికారంలో ఉండబట్టి అతను తప్పించుకుని తన డ్రైవర్ కారణమని అబద్ధం చెప్పాడని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆరోపించారు. పెద్ద సైకోతో పాటు ఎక్కడికక్కడ పిల్ల సైకోలు తయారయ్యారని ఆయన విమర్శించారు. మతిస్థిమితం లేని వైసీపీ నాయకులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు. కూటమి పాలనలో విశాఖకు టీసీఎస్ వచ్చిందని, రూ.15,083 కోట్లు పెట్టుబడితో 8 వేల ఉద్యోగాలు ఇచ్చేందుకు కాగ్నిజెంట్ ఎంవోయు చేసుకుందని ఆయన గుర్తు చేశారు. సంవత్సరానికి 5 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి - విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం అయిందని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు లభించిందని, సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ఫలించిందని ఆయన అన్నారు. మీడియా సమావేశంలో ఏపీ శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వై శ్రీను, వర్రే శ్రీనివాస్, యిన్నమూరి దీపు, రెడ్డి మనేశ్వరరావు, బుడ్డిగ రాధా, తవ్వా రాజా, నల్లం శ్రీను, బుడ్డిగ రవి, ఉప్పులూరి జానకి రామయ్య, నిమ్మలపూడి గోవింద్, మాటూరి రంగారావు, కడలి రామకృష్ణ, కిలపర్తి శ్రీను, శెట్టి జగదీష్, నల్లం ఆనంద్, కోసూరి చండిప్రియ, జక్కంపూడి అర్జున్, అగురు ధన్ రాజ్, మొకమాటి సత్యనారాయణ, మళ్ల వెంకట రాజు, సలాది ఆనంద్, మహబూబ్ ఖాన్, చింతపల్లి నాని, ముద్రగడ జయరామ్, దుత్తరపు గంగాధర్, కానేటి ప్రభుదాస్, ఆడారి లక్ష్మీ నారాయణ, కొల్లి నాని, బేసరి చిన్ని, కందికొండ అనంత్, అజ్జరపు రమేష్, బాషా లిమ్రా, ఉమా మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.


## రాజానగరం నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సహకరించాలని కోరిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: అమరావతి పర్యటనలో భాగంగా రాజానగరం నియోజకవర్గం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ వైద్య ,ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు ఐఏఎస్ ను కలిసి రాజానగరం నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సహకరించాలని కోరారు. సీతానగరం మండలంలోని బొబ్బిలంక గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనానికి 237 లక్షల అంచనా వ్యయంతో మంజూరైన నిర్మాణ పనులకు సంబంధించి చెల్లింపులు చేయని కారణంగా ప్లింత్ స్థాయిలో నిలిచిపోయినట్లు వివరించారు ఈ పీహెచ్సీ నిర్మాణం పూర్తి చేయడం ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు ఈ ప్రాజెక్టు యొక్క ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నూతన సిఎఫ్ఎంఎస్ ఐడి 2024బి163633 ద్వారా బకాయి చెల్లింపులను వెంటనే విడుదల చేయాలని కోరారు. సీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామంలో30 పడకల సామూహిక ఆరోగ్య కేంద్రం (సిహెచ్సి)ఏర్పాటు చేయాలని కోరారు. సీతానగరం మండలంలోని ప్రస్తుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని విస్తరించడానికి తగిన భూమి లేకపోవడంతో క్రొత్త సి హెచ్ సి ఏర్పాటుచేయవలసిన అవసరం ఉందన్నారు. రఘు దేవపురంలో సర్వే నెంబర్ 91/5లో ఒక ఎకరా భూమిని గుర్తించామన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత వలస కూలీలు పెరగడం, గండి పోచమ్మ ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య, వరదలు తరచుగా వచ్చే పరిస్థితులు ఆరోగ్య కేంద్రం అవసరాన్ని తెలియజేస్తుందన్నారు. సి హెచ్ సి నిర్మాణానికి అనుమతి, బడ్జెట్ కేటాయింపులను మంజూరు చేయాలని అభ్యర్థించారు. పై విషయాలపై సానుకూలంగా స్పందించిన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎం టి కృష్ణ బాబు ఐఏఎస్ వీలైనంత త్వరలో అనుమతులు మంజూరు చేసి త్వరలోనే నిర్మాణాలు చేపట్టి త్వరగా పూర్తి చేయడానికి సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## మన ఊరు మన అంగన్ వాడి

**ఆటపాటల ద్వారా చదువు చెప్పే విధానం అంగన్వాడీ ద్వారానే సాధ్యం.. సిడిపిఓ లక్ష్మి.**



**కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్.** మూడు సంవత్సరాల పిల్లలకు ఆటపాల పాటలు అల్పాహారం మధ్యాహ్నం భోజనం చక్కటి చదువులు అంగన్వాడీ ద్వారానే సాధ్యమని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న చక్కటి ఆటలో పాటలు కథలు మానసిక అభివృద్ధిని మేధాశక్తిని పెంపొందించుతూ స్వేచ్ఛ, ఆటపాటలు , కిడ్స్ కేర్ ని తలపించే అమ్మను మరిపించే అంగనవాడి కేంద్రంలో పిల్లలను జాయిన్ చేయాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందిస్తూ ముందుకు సాగారు. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట గ్రామం మూడవ ఏపీఎస్పీ ఎదురుగా గల ఆంజనేయ నగర్ అంగన్వాడి కేంద్రం 173 లో సూపర్వైజర్ డి మని, అంగన్వాడీ టీచర్ ఊట రాజేశ్వరి ల ఆధ్వర్యంలో మన ఊరు మన అంగన్వాడి కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో జాయిన్ అవ్వడానికి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలని అందించారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఐసిడిఎస్ కాకినాడ రూరల్ సూపర్వైజర్ వై లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక మూడు సంవత్సరాల నుండి నాలుగు సంవత్సరాల వరకు పిల్లలకు ఆటపాటలతో పాటు చదువులు చెప్పించాలని ఉద్దేశంతో ఉదయాన్నే అల్పాహారం మధ్యాహ్నం భోజనం సదుపాయాలు వారి ఆరోగ్యానికి మెరుగుపరిచేందుకు గుడ్లు, పాలు, తదితర సౌకర్యాలు అందించడం జరుగుతుందని ఇది ప్రతి ఒక్క తల్లిదండ్రులు సద్విని చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సిహెచ్ జ్యోతి, కే భవాని, వై పద్మావతి, ఆయాలు గౌరీ ,కే దేవి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని కమిటీలు త్వరగా పూర్తిచేయండి- నిమ్మకాయల.

**- జనసైనికులతో కలిసి వెళ్ళండి.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి పట్టుకొమ్మని పార్టీలో విభేదాలు పక్కన పెట్టి అన్ని కమిటీలు త్వరగా పూర్తి చేయాలని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్న రాజప్ప అన్నారు. సోమవారం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆధ్వర్యంలో తెదేపా నియోజకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజప్ప మాట్లాడుతూ పార్టీలో విభేదాలు పక్కన పెట్టి, గ్రామ, బూత్, మండల కమిటీలపై అందరూ దృష్టి సారించి ఏకగ్రీవంగా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నియోజకవర్గంలో జన సైనికులతో నడిచి వెళ్లాలని, పార్టీకి తగిన ప్రాధాన్యత ఇవ్వనప్పుడు తెదేపా జిల్లా ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకెళ్దామన్నారు. పార్టీలో చిన్న, చిన్న విభేదాలు ఉంటే అధిష్టానం దిష్టికి తీసుకురావాలని, పార్టీకి చెడ్డ పేరు తీసుకురావద్దన్నారు. యువత ప్రజా సమస్యలపై దృష్టి సారించి, బాధితులకు భరోసాగా నిలవాలన్నారు. తాము ఈ వారంలోనే మరల వచ్చి, నూతన కమిటీలను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చింతపల్లి సతీష్ కుమార్, కొమ్మిన వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి రాంబాబు, గంగిశెట్టి చంటిబాబు, కంటే నాగ కేశవరావు, అడపా వీరబాబు, రొంగల శ్రీనివాస్, నూనె వెంకన్న, చిట్టిప్రోలు పద్దరాజు, కొల్లం రత్నం, కందుల బాబు రాయుడు, మూడు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో మరణించిన పలు కుటుంబాలను రాజనగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా పరామర్శిం చారు. రాపాకలో సబ్బితి చంటియ్య ఇటీవల కాలంలో మరణించారు. సీతానగరం గ్రామంలోని ఓసిరెడ్డి రామలింగయ్య తల్లి , బూలా వెంకటేశులు తల్లి , బూలా నరేష్ కుమారుడు , కమిటీకి బుజ్జమ్మ, కూనవరం గ్రామంలో ఊటి రాజేశ్వరి, బడుగు కిషోర్, నండూరు బాపు, ఐలా సూరన్న కాపు వారి అత్తయ్య ఇటీవల మరణించిన కారణంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.కూనవరం గ్రామంలో పూటి రాజేశ్వరి , బడుగు కిషోర్ , నండూరి కాపు , ఐలా సూరన్న కాపు వారి అత్తయ్య ఇటీవల కాలంలో మరణించిన కారణంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని నింపారు. తమిటీకి అలవాలు గుండె సంబంధిత ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## రాజమండ్రి శ్రీసువర్ణ వర్తక సంఘం నకిలీ కమిటితో వర్తకులు మోసపోవొద్దు..

**- శ్రీసువర్ణ వర్తక సంఘం (రిజిస్టర్డ్) ప్రస్తుత అధ్యక్షుడు కడియాల శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ మధ్య కొంతమంది రాజమండ్రి సువర్ణ వర్తక సంఘం అంటు వర్తకులను మాయ చేసే ప్రయత్నాలు సాగిస్తున్నారు . వారి మాటలు నమ్మి వర్తకులు మోసపోవద్దు. మన సువర్ణ వర్తక సంఘానికి రాజకీయాలు ఆపాదిస్తు వర్తకుల వ్యాపారాలను భ్రష్టు పట్టించే విధంగా ఒక బోగస్ సంఘం నాయకులు ప్రచారం సాగిస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది. సువర్ణ వర్తక సంఘంలో విబేధాలు సృష్టించి శాంతి భద్రతల సమస్యలు సృష్టించే కుట్రలు మా దృష్టికి వచ్చాయి. సంబంధిత కుట్ర దారులపై పోలీస్ వారికి పిర్యాదు చేయటం జరిగింది. శ్రీ సువర్ణ వర్తక సంఘం పేరుతో బోగస్ కమిటీగా ప్రచారం సాగించుకుంటున్న వారి పట్ల వర్తకులు అప్రమత్తంగా వుండాలని ఆయన తెలిపారు. శ్రీ సువర్ణ వర్తక సంఘం (రిజిస్టర్) కిమిటికి ఎన్నికల ద్వారా ఎన్నిక కాబడిన అధ్యక్షుడును నేను . తిరిగి నేటికి ఎన్నికలు జరగలేదని తెలియ చేస్తున్నాము.తిరిగి ఎన్నికలు జరిగే వరకు నేనే అధ్యుక్షుడనని , ఎన్నికలు జరిపించ మని సంబంధిత అధికారులను కోరియున్నాము.దొంగచాటుగా కుట్ర పూరితంగా వర్తకులను మోసం చేసే ఉద్దేశ్యంతో బోగస్ కమిటిని స్వయం ప్రకటితంగా ప్రకటించుకుని అసాంఘిక చర్యలకు కుట్రలు చేస్తున్నారని ఆయన అనుమానం వ్యక్తం చేసారు . తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వారు ,ఎస్ పి వారు తక్షణమే దృష్టి సారించి మా వర్తకులకు తగు రక్షణ కల్పించగలరని , నిబంధనలు మేరకు ఎన్నికలు జరిపించుటకు చర్యలు తీసుకోవాలని,శ్రీ సువర్ణ వర్తక సంఘం ప్రతిష్టకు భద్రత కల్పించాలని ప్రస్తుత అధ్యక్షులు కడియాల శ్రీనివాస్ కోరారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలోని పి జి ఆర్ ఎస్ కు 70 ఫిర్యాదులు....

**.పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి- జిల్లా ఎస్పీ...**



**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్** ఈరోజు పి జి ఆర్ ఎస్ కార్యక్రమమునకు 70 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా తెలియచేశారు

ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు జారీ చేశారు జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

మంగళవారం 24 జూన్ 2025
www.viswamvoice.com





## అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

**ఈ వారం దాత స్వర్గీయ బండారు వరలక్ష్మి జ్ఞాపకార్థం వారి భర్త బండారు చిన్నయ్య**



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 23:స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు ఈవారం ఆర్థిక సహాయం అందించిన దాత జగ్గంపేట మండలం మర్రిపాక గ్రామానికి చెందిన స్వర్గీయ బండారు వరలక్ష్మి జ్ఞాపకార్థం వారి భర్త మర్రిపాక గ్రామ మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండారు చిన్నయ్య ఆర్థిక సహాయంతో నిర్వహించిన అన్న క్యాంటీన్ ను జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వంలో పేదవాడి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో చంద్రబాబు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తే ఆ తర్వాత వచ్చిన వైసీపీ అన్నా క్యాంటీన్ రద్దుచేసిందని జగ్గంపేట నియోజకవర్గం లో గత మూడున్నర సంవత్సరాల క్రితం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ప్రారంభించారని అప్పటినుండి దాతల సహకారంతో కొనసాగుతుందని అన్నారు. ఈ వారం అన్నా క్యాంటీన్ ను బండారు చెన్నయ్య ఆర్థిక సాయంతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, బద్ది సురేష్, దేగల సత్తిబాబు, కాపవరపు ప్రకాశరావు, గద్దె మారుతి, పైల శివరామకృష్ణ,రెడ్డి ఆంజనేయులు, కాపవరపు సత్యనారాయణ, వాసిరెడ్డి ముత్యాలరావు, బండారు అప్పలనాయుడు, కొసన అమ్మిరాజు, కలిగట్ల బాబురావు, వేగేశ్న ప్రసాద్ రాజు, అడ్డాల అప్పలరాజు, పి లా మహేష్, మానేపల్లి సాయి, ఎండి కాజా తుమ్మల కిషోర్, సాంబత్తుల చంద్రశేఖర్, మారిశెట్టి గంగ, వాన శెట్టి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో ఘనంగా ఒలింపిక్ రన్ నిర్వహణ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్**




**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 23 ఒలింపిక్ అసోసియేషన్ కాకినాడ వారి సౌజన్యంతో ఒలింపిక్ రన్ – 2025 జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు. ఒలింపిక్ గేమ్స్ జూన్ 23 1894 సంవత్సరంలో ఏథెన్స్ లో ప్రారంభమైన సందర్భాన్ని పురస్కరించుకుని జగ్గంపేట పట్టణం లోని హై స్కూల్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు వరకు విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులచే ఒలింపిక్‌డే ర్యాలీ జూడో జిమ్మ అండ్ కరాటి మాస్టర్ టీవీవి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ఒలింపిక్ రన్ ప్రారంభించి క్రీడాజ్యోతి పట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా సీఐ వై ఆర్ కె మాట్లాడుతూ క్రీడాకారులు రాణించి జాతీ య స్థాయిలో ఎదగాలన్నారు. ఒలింపిక్ క్రీడల ద్వారా దేశానికి గౌరవం, శాంతి, ఐక్యత ప్రోత్సహించడం వంటివి ఏర్పడుతాయన్నారు. క్రీడాకారులుగా రాణిస్తే ప్రభుత్వం వారిని గుర్తించి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ టీవీఎస్ రంగారావు, డ్రిల్ మాస్టర్ నాగమణి, టి లక్ష్మణరావు, కే సాయికృష్ణ, వై దేవి కృష్ణ, ఎం వెంకటేష్, జయంత్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయన్ని ముట్టడించిన ఆశాలు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా....

**కాకినాడసిటీ:విశ్వం వాయిస్ న్యూస్** వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయన్ని ఆశా కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ముట్టడించారు ఈ ముట్టడిని ఉద్దేశిస్తూ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి మాట్లాడుతూ, ఎన్నికల ముందు చిరుద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు కూటమి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం మోసం చేసిందని విమర్శించారు. ఆశా కార్యకర్తలకు తల్లికి వందనం మరియు కుటుంబంలో వృద్ధులకు వృద్ధాప్య పెన్షన్, వికలాంగ పెన్షన్, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ కి గర్భిణీ నమోదుల టార్గెట్ పెట్టరాదని, టార్గెట్లు చేయకపోతే శాలరీలు వెయ్యమనే అధికారుల వేధింపులు ఆపాలని, టిబి, లెప్రసీ, ఎన్సిడి లాంటి ఆన్లైన్ లింకులతో సర్వేలు, ఫీవర్ సర్వేలు ఆపాలని, ప్రభుత్వం నాసిరకమైన ఫోన్లు మార్చి కొత్తఫోన్లు ఇవ్వాలని, ఆన్ లైన్ రికార్డులు నమోదు, రివ్యూలు ఆపాలని, ఆశాల చేత చేయిస్తున్న అదనపు పనికి



ఆదనపు వేతనం చెల్లించాలని, ప్రతీ నెలా జిల్లా అధికారులతో జాయింట్ మీటింగ్ పెట్టి సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు.
సంక్షేమ పథకాలు అమలుకు ఆటంకంగా ఉన్న సి ఎఫ్ ఎం ఎస్ నమోదును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మార్పు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ధర్నా చేసిన ప్రతిసారి అధికారులు అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం మినహా ఆచరణలో పరిష్కారం కనబడడం లేదని ఇది మిలిటెంట్ పోరాటాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా డీఎంహెచ్వో నరసింహనాయక్ అందించగా ఆయన స్పందిస్తూ ఆశా కార్యకర్తలకు టార్గెట్లు అనేవి ఏవి ఉండవని, అధికారులు ఎవరైనా టార్గెట్లు విధిస్తే చర్యలు తీసుకుంటామని, అధికారులకు రాతపూర్వక ఆదేశాలు ఇస్తామని, ఈ వారంలోనే అధికారులతో జాయింట్ మీటింగ్ ఏర్పాటుచేస్తామని, సంక్షేమ పథకాల అమలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అంకాడి పద్మావతి, జిల్లా కోశాధికారి నొక్కు లలిత, రాయుడు నాగలక్ష్మి, ఎం.బేబి, ఎం.లక్ష్మీ, సిహెచ్. వెంకట లక్ష్మీ, ఎల్.దుర్గాదేవి, సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు షేక్ పద్మ, అనంతలక్ష్మి నగర అధ్యక్షురాలు భారతిప్రియ, నాయకులు లక్ష్మీ, వరలక్ష్మి, నాగలక్ష్మి, వేణి తదితరులు పాల్గొన్నారు

## ప్రజాకవి, ఉత్తమ కమ్యూనిస్టు యాసలపు సూర్యారావు 13 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నివాళి

**కాకినాడసిటీ: విశ్వం వాయిస్ న్యూస్** ప్రజాకవి ఉత్తమ కమ్యూనిస్టు కామ్రేడ్ యాసలపు సూర్యారావు 13 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఆదివారం ఉదయం కాకినాడ సుందరయ్య భవన్ లో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేషబాబ్జీ, నగర కమిటీ సభ్యులు కె. సత్తిరాజు లు సూర్యారావు చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా శేషబాబ్జీ, కె. వీరబాబు, వర్మ, సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ ప్రాథమిక విద్య మాత్రమే అభ్యసించిన సూర్యారావు పండితులకు ఏమాత్రం తీసిపోకుండా కవితలు, రచనలు చేసారన్నారు. సైకిల్ షాపు మెకానిక్ అయినా ఎర్రజెండా చేతపట్టి అభ్యుదయ మార్గంలో పయనించి ఎర్రజెండా కే వన్నె తెచ్చే విధంగా ఆయన కార్యాచరణ సాగిందన్నారు. యువజన, కార్మిక, రైతు, కళా రంగాల్లో పనిచేసిన సూర్యారావు సిపిఎం పెద్దాపురం పట్టణ కార్యదర్శిగా, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కమిటీ సభ్యుడు గా



పని చేసారని తెలిపారు. రెండు సార్లు పెద్దాపురం మున్సిపల్ కౌన్సిలర్ ప్రజా వాణి వినిపించారని, ఉత్తమ కమ్యూనిస్టు గా సూర్యారావు చిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు మలక వెంకట రమణ, నాగాబత్తుల సూర్యనారాయణ లతో పాటు సిహెచ్. సతీష్, అనపర్తి ఏడుకొండలు, మేడిశెట్టి వెంకట రమణ, పి. జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ యువత పోరు..,..



**కాకినాడకలెక్టరేట్ : విశ్వం వాయిస్ న్యూస్** వై.యస్.ఆర్ సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షతన యువత పోరు కార్యక్రమం కాకినాడ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ చేసి కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మరియు మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్,కాకినాడ సిటీ అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్నవిద్య సాగర్,వై.యస్.ఆర్ సిపి రాష్ట్ర మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి,రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, కాకినాడ జిల్లా వివిధ పదవుల్లో ఉన్న అధ్యక్షులు,నియోజక వర్గంలో ఉన్న అధ్యక్షులు మరియు పార్టీ అభిమానులు,మాజీ కార్పొరేటర్లు,నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు సమావేశం



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా, జగ్గంపేట, అమరావతి, జూన్ 23: కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా అమరావతిలో గల సచివాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమం లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రులు తోపాటు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ సుపరి పాలనే లక్ష్యంగా ప్రజలకు సంక్షేమం అందించ డమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సాగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాతదందాల్లేవు.దౌర్జన్యాల్లేవు బెదిరింపుల్లేవు వేధింపుల్లేవు పథకాల్లో కోతల్లేవు మండు వేసవి లోనూ విద్యుత్ కోతల్లేవు పథకాలపై సొంత ప్రచార యావ లేదు ప్రతి దానికీ పార్టీల రంగు ల్లేవు ఒకటే లక్ష్యం ఒకటే గమ్యం ఐదేళ్ల విధ్వంసంకి గురైన రాష్ట్రాన్ని మళ్లీ నిలబెట్టాలని అభివృద్ధిలో పరుగులు తీయించాలని సుపరి పాలనే లక్ష్యంగా ప్రజలకు సంక్షేమం అందించ డమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ ఏడాది పాలన సాగింది. ఈ నేప థ్యంలో ఏడాది పాలన పండగల సాగిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు.

# సచివాలయ ఉద్యోగుల నిరసన

**కాకినాడసిటీ : విశ్వం వాయిస్ న్యూస్** ఉద్యోగుల బదిలీలలో హేతుబద్ధీకరణకు సంబంధించిన జీవోలపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సచివాలయ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.స్థానిక కాకినాడ మునిసిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ స్థానిక సంస్థలలో (యూ ఎల్ బి లు)జిఎస్ డబ్ల్యూఎస్ వ్యవస్థ కింద పనిచేస్తున్న ఉద్యోగులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోలకు సంబంధించి పలు సమస్యలు ఎదురౌతున్నాయన్నారు. ఉద్యోగులు తమ స్వస్థల మండలంలో పనిచేయడాన్ని నిషేధిస్తుందని, ఇది యూఎల్బీ ప్రాంతాలలో తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోందన్నారు. పట్టణ ఉద్యోగులకు మండల్ కాకుండా స్థానిక వార్డును బదిలీలకు యూనిట్‌గా పరిగణించాలని కోరారు. మిగులు సిబ్బందిని ఎలా గుర్తించి నిర్వహిస్తారనే దానిపై జీవోలో స్పష్టత లేదన్నారు. పారదర్శక ప్రమాణాలు లేకుండా డిప్యుటేషన్లు జరగవచ్చనే ఆందోళన ఉందని,పూర్తి హేతుబద్ధీకరణతో మార్గదర్శకాలు జారీ చేసిన తర్వాత మాత్రమే బదిలీలను ప్రారంభించాలన్నారు. చాలా మంది ఉద్యోగులు ఐదు సంవత్సరాలకు పైగా సర్వీస్ పూర్తి చేసి పదోన్నతి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. బదిలీలు ప్రారంభించే ముందు పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, నోషనల్ ఇంక్రిమెంట్‌లు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలను



విడుదల చేయాలని కోరారు. బదిలీలు సీనియారిటీ ఆధారంగా పారదర్శక పద్ధతిలో జరగాలని, సిఫార్సు లేఖలు లేదా ఇతర అనధికారిక కారకాల ప్రభావంతో కాదన్నారు.రెండు రోజుల్లో స్పష్టత లేనప్పుడు, ఉద్యోగులు పెన్–డౌన్ సమ్మెలు వంటి శాంతియుత నిరసన చేస్తామన్నారు.అనంతరం మునిసిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పలువురు వార్డు సెక్రటరీలు,అడ్మినిస్ట్రేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన బాధితులు భారీగా తరలివచ్చిన మార్వాడీలు....

**కరప:విశ్వం వాయిస్ న్యూస్** రాజస్థాన్ నుంచి వచ్చి కరపలో చిరు వ్యాపారం చేసుకుంటున్న గోవింద్, లీలా బంజారాల కుమార్తెను ఇదే గ్రామానికి చెందిన 23 ఏళ్ల యువకుడు కిడ్నాప్ చేసి తీసుకెళ్లిపోయాడు. ఈ నెల 8వ తేదీన బాలిక తల్లిదండ్రులు కరప పోలీసులకు ఫిర్యాదు చేసారు. కరప పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు అనంతరం వారి ఇంటి పక్కనుండే ఆ యువకుడు కూడా కనపడడం లేదని తెలియడంతో ఆ యువకుడే ఆ బాలికను తీసుకెళ్లినట్లు పోలీసులు నిర్ధరించారు. రూరల్ సీఐ చైతన్య కృష్ణ,కరప ఎస్ ఐ తోట సునీత పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. వారి సెల్ నెంబర్లు, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, ఫేస్ బుక్ తదితర పూర్తి వివరాలు ఆరా తీశారు.అయినా వారికి ఎలాంటి ఆచూకీ లభించలేదు. పది రోజుల నుంచి సిఐ,ఎస్ఐ బృందం పూర్తిగా ఇదే కేసుపై దృష్టి పెట్టింది. కానీ ఎలాంటి ఆధారాలు లభించకుండా ఆ యువకుడు జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది .
ఈ నేపథ్యంలో తన కుమార్తె కనపడకపోవడంతో తిండి తినడం మానేయడంతో బాలిక తల్లి అస్వస్థత గురై చికిత్స పొందుతోంది. అయినప్పటికీ సోమవారం బాలిక తల్లిదండ్రులు తోపాటు కాకినాడ ఇతర ప్రాంతాలకు చెందిన మార్వాడీలు 50 మంది పైగా జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ను కలిశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసారు.అక్కడి నుంచే ఎస్ పి బిందుమాధవ్ కరప ఎస్ఐతో మాట్లాడారు. 16 రోజులు దాటింది ఎఫ్ఐఆర్ వేసి. వెంటనే దీనిపై దృష్టి పెట్టి బాలిక ఆచూకీ కనుగొనాలని ఆదేశించారు. మూడు రోజుల్లోగా సమస్య పరిష్కరిస్తామని ఎస్ పి వారికి హామీ ఇచ్చారు. అనంతరం వారు కలెక్టరేట్ కు చేరుకున్నారు. అక్కడ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం గాని రాష్ట్రం నుంచి చిరు వ్యాపారం చేసుకుంటున్న తమ బాలికను తీసుకెళ్లిపోయారని కన్నీటి పర్యంతమయ్యారు. మార్వాడీలంతా ఏకతాటి



పైకొచ్చి ఆ యువకుడిపై ఫోక్సో డిమాండ్ చేస్తున్నారు.పోలీసులు బాలికతో పాటు ఆ యువకుడి స్నేహితులను విచారిస్తున్నారు. ఎలాంటి చిన్న ఆధారం దొరికినా అక్కడికి వెళ్లి వారిని తీసుకొచ్చేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. బాలిక ఫోటో, ఫోన్ నెంబర్ పోలీస్ స్టేషన్, ఎస్ఐ, సిఐ నెంబర్లతో కూడిన పోస్టర్లను ఎస్ఐ సునీత హైదరాబాద్ కూడా పంపించారు. బాలిక తల్లి పూర్తి అస్వస్థకు గురైంది. ఆమె పరిస్థితి చూసి తమకు భయమేస్తుందని మార్వాడీలు చెబుతున్నారు. మార్వాడి సంఘం నాయకుడు అమన్ జైన్ కూడా అధికారులతో మాట్లాడారు .అదేవిధంగా జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణవేణి అధికారులతో మాట్లాడి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని సూచించారు. అధికారులు ప్రయత్నం చేస్తున్నప్పటికీ 16 రోజులుగా ఆ యువకుడు లేదా బాలిక ఆచూకీ దొరక్క పోవడంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే కాకినాడ జిల్లాలో కొందరు అదృశ్యమైన కేసులను కేవలం గంటల వ్యవధిలో పోలీసులు చేదించారు. కానీ ఈ కేసు మాత్రం వారికి చిక్కుముడిగా మారింది .ఎస్ ఐ సునీత నాలుగు రోజుల నుంచి పోలీస్ స్టేషన్లోనే ఉండి అన్ని వివరాలు తీస్తున్నప్పటికీ ఎక్కడా చిన్న ఆధారం కూడా దొరకడం లేదు. తల్లిదండ్రులు మాత్రం బాలిక కోసం తిండి తినకుండా పోలీస్ స్టేషన్ వద్ద పడిగాపులు. పడుతున్నారు

## ఆదిత్య గ్లోబల్ యూనివర్సిటీలో మొదలైన ఎన్సిసి వార్షిక ట్రైనింగ్ క్యాంప్




**కాకినాడ రూరల్: విశ్వం వాయిస్ న్యూస్.** ఆదిత్య గ్లోబల్ యూనివర్సిటీలో 18 ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి కాకినాడ వారి ఆధ్వర్యంలో ఎన్సిసి వార్షిక ట్రైనింగ్ క్యాంపు ఈ నెల 22 నుండి జూలై 1 వరకు జరుగుతుందని క్యాంప్ కమాండెంట్ మేజర్ కె మహమ్మద్ ఆసిఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన క్యాంప్ ప్రారంభ కార్యక్రమంలో మేజర్ ఆసిఫ్ మాట్లాడుతూ ఎన్సిసి ట్రైనింగ్ క్యాంపులో విద్యార్థులకు క్రమశిక్షణ, రైఫిల్ వినియోగం, డ్రిల్, మ్యాప్ రీడింగ్, దేశభక్తి, ఆరోగ్యము పరిశుభ్రత , నాయకత్వ లక్షణాలు వంటి వివిధ అంశాలపై ఈ పది రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని అదేవిధంగా విద్యార్థులు త్రివిధ దళాల లో జాయిన్ అయ్యేవిధంగా ఆసక్తిని రేపటం జరుగుతుందని తెలిపారు. ట్రైనింగ్ లో భాగంగా ఎన్సిసి క్యాడెట్లకు డ్రోన్ టెక్నాలజీ మీద కైట్ కళాశాలకు చెందిన సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ జి సత్య ప్రతాప్ చేత ప్రత్యేక ఉపన్యాసాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం వ్యాయామం క్రీడలు యోగ మీద ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి విద్యార్థులు మానసిక మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకునే విధంగా శిక్షణ ఇవ్వబడుతుందని సుబేదార్ మేజర్ హేమంత్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో వివిధ కళాశాలలు మరియు స్కూళ్ల కు చెందిన 443 క్యాడెట్లు మరియు ఎన్సిసి ఆఫీసర్లు, పి ఐ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు ఎన్సిసి తరపున తెలియజేయడం జరిగింది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ జిల్లా ఎడిషన్
మంగళవారం 24 జూన్ 2025
www.viswamvoice.com





## మహిళా సర్పంచుల మూడు రోజుల శిక్షణా కార్యక్రమం...



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** రాష్ట్రము లోని స్థానిక సంస్థల మహిళా ప్రజా ప్రతినిధులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి. పంచాయతీ రాజ్ శిక్షణ సంస్థ ఏ పి ఎస్ ఐ ఆర్ డి పి ఆర్ అద్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్, కాకినాడ లో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమమును జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ రావు ప్రారంభించియున్నారు. ఈ సందర్భంగా విపర్తి వేణుగోపాల్ రావు మాట్లాడుతూ మహిళా నాయకత్వంలో మార్పు స్థానిక స్వపరిపాలనలో సాధికారత భారతదేశంలో లింగ సమానత్వమే లక్ష్యంగా అనేక విధానాలు అమలులో ఉన్నప్పటికీ, మహిళలు రాజకీయాలలో నిర్ణయలు తీసుకోవడంలో తక్కువ ప్రాతినిధ్యం పొందుతున్నారు అని అభిప్రాయం వ్యక్తం చేసియున్నారు. ఈ శిక్షణా కార్యక్రమములో ముఖ్య కార్యనిర్వహణాధికారి జిల్లా ప్రజా పరిషత్ వి.వి.వి.యస్.లక్ష్మణ్ రావు మాట్లాడుతూ మార్పు ద్వారా విజేతలు" మహిళా సాధికారతతో స్వపరిపాలన సాధ్యం పేరిట ఈ శిక్షణా కార్యక్రమము ముఖ్య ఉద్దేశ్యం అనియు మరియు స్థానిక సంస్థల పాలకులుగా నిర్వహణ నైపుణ్యాలు నాయకత్వ లక్షణాలు విధులు - భాద్యతలు, లింగం, లింగత్వం మరియు పితృస్వామ్యం పై అవగాహన, 73వ రాజ్యాంగ సవరణ మరియు స్థానిక పాలనలో మహిళలకు అవకాశాలు) భాగం (1) %ం% భాగం (2), పంచాయతీ రాజ్ వ్యవస్థ మరియు ముఖ్యమైన భాగాలు, నిధులు, విదులు, భావ వ్యక్తీకరణ నైపుణ్యం ప్రజాస్వామ్య విధుల సులభతరం వంటి అంశాల పై ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమములు రూపొందించియున్నాము అని తెలుపుతూ శిక్షణా కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

## వాహన దారులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ట్రాఫిక్- 1 సీఐ రమేష్...



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్** కల్పనా సెంటర్ దగ్గర నెంబర్ ప్లేట్స్ సరిగా లేని వాహనాలపై హెల్మెట్ వాడకం పైన, ట్రాఫిక్ రూల్స్ పై" సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ట్రాఫిక్-1 పోలీసులు

మోటార్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ వారు జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని రాష్ అండ్ నెగ్లిజెన్స్ గా డ్రైవ్ చేయరాదని, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని సెల్ ఫోన్లో మాట్లాడుతు డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా పాటించాలని మోటార్ వెహికల్ యాక్ట్ కొత్త చట్టం ప్రకారం తప్పు చేసిన వాహన దారులకు భారీ జరిమానాలు విధించబడునని తెలియజేశారు

సైబర్ నేరలలో భాగముగా 1) ఆన్లైన్ మోసాలు, 2) ఫేక్ లోన్స్ మోసాలు, 3) ఆన్లైన్ జాబ్స్/వర్క్స్ 4) డిజిటల్ అరెస్టు 5) 112/100, 1930, 1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించారు ఈ కార్యక్రమం లో ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్ రమేష్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆదిత్య గ్లోబల్ యూనివర్సిటీలో మొదలైన ఎన్. సి. సి.వార్షిక ట్రైనింగ్ క్యాంప్.....

**కాకినాడ,సూరంపాలెం:**



**విశ్వం వాయిస్ న్యూస్** ఆదిత్య గ్లోబల్ యూనివర్సిటీలో 18 ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి కాకినాడ వారి ఆధ్వర్యంలో ఎన్సిసి వార్షిక ట్రైనింగ్ క్యాంపు ఈ నెల 22 నుండి జూలై 1 వరకు జరుగుతుందని క్యాంప్ కమాండెంట్ మేజర్ కె మహమ్మద్ ఆసిఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన క్యాంప్ ప్రారంభ కార్యక్రమంలో మేజర్ ఆసిఫ్ మాట్లాడుతూ ఎన్సిసి ట్రైనింగ్ క్యాంపులో విద్యార్థులకు క్రమశిక్షణ, రైఫిల్ వినియోగం, డ్రిల్, మ్యాప్ రీడింగ్, దేశభక్తి, ఆరోగ్యము పరిశుభ్రత , నాయకత్వ లక్షణాలు వంటి వివిధ అంశాలపై ఈ పది రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని అదేవిధంగా విద్యార్థులు త్రివిధ దళాల లో జాయిన్ అయ్యేవిధంగా ఆసక్తిని రేపటం జరుగుతుందని తెలిపారు. ట్రైనింగ్ లో భాగంగా ఎన్సిసి క్యాడెట్లకు డ్రోన్ టెక్నాలజీ మీద క్రైట్ కళాశాలకు చెందిన సబ్ లెఫ్టినెంట్ డాక్టర్ జి సత్య ప్రతాప్ చేత ప్రత్యేక ఉపన్యాసాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం వ్యాయామం క్రీడలు యోగ మీద ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి విద్యార్థులు మానసిక మరియు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకునే విధంగా శిక్షణ ఇవ్వబడుతుందని సుబేదార్ మేజర్ హేమంత్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో వివిధ కళాశాలలు మరియు స్కూళ్ల కు చెందిన 443 క్యాడెట్లు మరియు ఎన్సిసి ఆఫీసర్లు, పి ఐ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు ఎన్సిసి తరఫున తెలియజేయడం జరిగింది.

# స్వాతి హెల్పింగ్ హాండ్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### గ్రామస్థాయిలో అలయన్స్ సేవలు విస్తృతం చేయాలి...

### డా చప్పిడి వెంకటేశ్వరరావు



**కాకినాడ సిటీ:విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ స్థానిక బాలాజీ చెరువు సెంటర్ కాస్మోపాలిటన్ క్లబ్ నందు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవము క్లబ్ అధ్యక్షులు, ఎస్.ఎల్.సి.సి మెంబెర్ అలై మద్దా వికాష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్ అలై. డా. చప్పిడి వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా 106 గవర్నర్ అలై పెంకే గోవిందరాజు, విశిష్ట అతిథిలుగా కాకినాడ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు మాసుమేను గంగయ్య, సౌత్ మల్టిపుల్ ట్రెజరర్ వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 2025 26 సంవత్సరానికి గాను స్వాతి హెల్పింగ్ హాండ్స్ ప్రెసిడెంట్ గా అలై మద్దా వికాష్, కార్యదర్శి గా అలై నీలపాల శ్రీనివాస్, కోశాధికారి గా అలై కొత్త మెహెర్ శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, అలాగే క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గా కొనతాల నాగ బాల వరకుమార్, జాయింట్ సెక్రటరీ గా అలై సి. హెచ్ గణేష్, పి ఆర్ ఓ గా దాసరి ప్రసాద్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమానికి ఇన్స్టాలేషన్ ఆఫీసర్ పూర్వపు గవర్నర్ అలై కొవ్వూరి మునిరెడ్డి నూతన కార్యవర్గ విధి విధానాలను తెలియజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ యొక్క ప్రాముఖ్యతను సభ్యులకు తెలియజేసి క్లబ్ సేవలను గ్రామస్థాయిలో విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. గవర్నర్ గోవిందరాజు మాట్లాడుతూ స్వాతి హెల్పింగ్ హాండ్స్ గత సంవత్సరం 15 లక్షల రూపాయల విలువైన మెడికల్ క్యాంపులను నిర్వహించిందని అలాగే ఈ సంవత్సరం కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి క్లబ్ ను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. విశిష్ట అతిథి మాసుమేను గంగయ్య మాట్లాడుతూ తన చిన్ననాటి మిత్రుడు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పిలుపుమేరకు ఈ సమావేశానికి హాజరు కావడం జరిగిందని సమావేశం చూసిన తర్వాత అలయన్స్ ఫ్యామిలీలో చేరడానికి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు అలాగే ఈ సంవత్సరం తన వంతుగా ప్రజలకు క్లబ్ ద్వారా సేవలందిస్తానని తెలియజేశారు. వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ 2024 25 సంవత్సరంలో అంతర్జాతీయ స్థాయిలో 106 సేవలకు అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు రావడం జరిగిందని ఈ అవార్డు రావడానికి స్వాతి హెల్పింగ్ హాండ్స్ చేసిన సేవలు కూడా సహాయ పడ్డాయని ఈ సంవత్సరం స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు చేస్తూ అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డును మన జిల్లాకు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు పై ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి క్లబ్ పేరును మరింత ఉన్నత స్థాయిలో నిలబెడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ అలై పెంకే శివకుమార్, డీసిటీ అలై కిరణ్ కుమార్, డిసి అలై వనుం ఉపేంద్రనాథ్, డిసి అలై కాకరపల్లి శ్రీనివాస్, జెడ్ సీలు అలై బాలా త్రిపుర సుందరి, అలై దొడ్డి వీరేంద్ర, డిస్ట్రిక్ట్ పిఆర్ఓ అలై దుర్గా సుభద్ర, గార్ అలై కె లక్ష్మీ నాగేంద్ర, సౌత్ మల్టిపుల్ కోఆర్డినేటర్ అలై కే సతీష్,అలై డా. సన్యాసిపాత్రుడు, అలై గాలి రవికృష్ణ, యోగా గురువు పెంకే లోవరాజు, భరత్,అలై గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ పిజిఆర్ఎస్‌కు 335 అర్జీలు



**కాకినాడ కలెక్టరేట్: విశ్వం వాయిస్ న్యూస్** వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం అందివ్వాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీ.పెద్దిరాజు, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల రావు ఇతర అధికారులతో కలిసి హాజరై, జిల్లా చుట్టుప్రక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం 335 అర్జీలు అందాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్..మాట్లాడుతూ ప్రజలలో సంతృప్తి స్థాయిని పెంచేలా పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తులను జిల్లా అధికారి ఆడిటింగ్ చేయాలని ఆయన సూచించారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రీ ఓపెన్ అయ్యే దరఖాస్తుల పట్ల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను %Meekosam.ap.gov.in (మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## కోరింగ మడ అడవులలో మహారాష్ట్ర శిక్షణ ఎఫ్ బీ వోలు

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ ప్రతినిధి:** కాకినాడ జిల్లాలోని కోరింగ పంచాయతీలో ఉన్న కోరింగ అభయారణ్యంలో చొల్లంగి పర్యాటక కేంద్రాన్ని మహారాష్ట్ర ఫారెస్ట్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ కు చెందిన శిక్షణ ఎఫ్ బీ ఓలు 52 మంది ఆదివారం సందర్శించారు. కోరింగ వన్యప్రాణి విభాగ ఫారెస్ట్ రేంజర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో శిక్షణ ఎఫ్బి ఓలకు , మహేష్ మడ అడవుల్లో సంచరించే కనిపించే వృక్షాలకు పక్షులకు మత్స్యజాతులపై అవగాహన కల్పించారు. మహారాష్ట్ర నుంచి వచ్చిన బృందం మడ అడవులలోని చెక్కల వంతెన పై నడుస్తూ మడ అడవుల అందాలను ఆస్వాదించారు. సముద్ర మగ వరకు బోధి షికారు చేసి కోరింగ మడ అడవుల గురించి ఫారెస్ట్ అధికారులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ బి వో లు మరియు కోరింగ ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత అన్ని క్రీడల్లోనూ రాణించాలి

### ఎమ్మెల్సీ సోము వీర్రాజు

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పటవల జడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో దాసరి రవిరాజు మెమోరియల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. 46 జట్లు పాల్గొనగా ఫైనల్లో సీతారాంపురం గొర్రెపూడి తలపడ్డాయి. సీతారాంపురం జట్టు విజేతగా నిలిచింది గొర్రెపూడి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. నిర్వాహకుడు చెక్కా అజయ్ వర్మ మాట్లాడుతూ సీతారాంపురం జుట్టు విజేతగా గొర్రెపూడి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు, రెండు జట్లకు భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాజీ ఎమ్మెల్యే చెల్లె వివేకానంద విజేతలకు ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు చెల్లె వివేకానంద,దాట్ల పృథ్వీరాజ్, ధూళిపూడి వెంకటరమణ, పొన్నమండ రామలక్ష్మి, మేడిశెట్టి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## అంబాజీపేట జడ్పీ హైస్కూల్ లో ఒలింపిక్ రన్ డే




**అంబాజీపేట %-% విశ్వం వాయిస్ న్యూస్** జిల్లా స్థాయిలో నిర్వహించిన ఒలింపిక్ రన్ డే కార్యక్రమం అంబాజీపేటలో జడ్పీ హైస్కూల్లో సోమవారం ఘనంగా జరిగింది. ఈ రన్ కార్యక్రమం జడ్పీ హై స్కూల్ నుంచి ప్రారంభమై మార్కెట్ యార్డ్ వరకు సాగింది. ఈ కార్యక్రమాన్ని టైక్వాండో కోచ్ పి. త్రిమూర్తులు, జెడ్పీ హెచ్ఎస్ వ్యాయామ ఉపాధ్యాయులు ఉమా మహేశ్వరరావు, ఆదిలక్ష్మి, అందే సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె. సాయిరాం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టైక్వాండో విద్యార్థులు, మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, సెంట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అంబాజీపేట మండల పీఈటీలు, ప్రజా ప్రతినిధులు కొర్లపాటి గోపీ, గుడాలగు పణి, రవణం రాము, వీర సతీష్, కోచ్‌లు పి. భూషణం, డి. రాఘవేంద్ర తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. ఒలింపిక్ స్ఫూర్తిని విద్యార్థులలో నెలకొల్పే దిశగా ఈ రన్ డే కార్యక్రమం ప్రేరణగా నిలిచిందని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

# కలుషిత నీటి వినియోగం గర్భాశయ క్యాన్సరుకు కారణం






**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అపరిశుభ్రమైన వాతావరణంతో పాటు కలుషిత నీటి వినియోగం కూడా బాలికలు, మహిళల గర్భాశయ (ముఖద్వార) క్యాన్సర్ రావడానికి కారణం అవుతున్నాయని ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ కె.శ్రీనివాస్ (హైదరాబాద్) పేర్కొన్నారు. భారత దేశ ప్రజలకు సోకుతున్న నాలుగు ప్రధాన కేన్సర్ రోగాల్లో రెండో స్థానంలో ఉన్న మహిళలకు సోకుతున్న గర్భాశయ కాన్సర్ రావడానికి ఒకానొక కారణం వారి దేహశు ద్ధికి వినియోగిస్తున్న నీరు పరిశుభ్ర మైనది కాకపోడమేనని ఆయన వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ (ఎ.పి.మాస్) సారధ్యంలో శంఖవరం వెలుగు పథకం ఆధ్వర్యంలో నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత(వాష్) పై క్షేత్ర స్థాయి కార్యకర్తలైన వెలుగు మహిళా సంఘాల సహాయకులు, సిసిలకు ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ... అందుకే నీరు, పారిశు ధ్యం, పరిశుభ్రత అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ 2014 -'19 సంవత్సరాల మధ్య స్వచ్ఛ భారత్ మిషన్ పథకం నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి ప్రజల్లో అవగాహన కల్పించాయని శ్రీనివాస్ పేర్కొన్నారు. స్వచ్ఛ భారత్ పథకంలో ప్రజల సంపూర్ణ ఆరోగ్యాన్ని కాఉక్షించేశ పారిశు ధ్యానికి సంబంధించి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ప్రక్రియలో రెండు గుతల సెప్టిక్ ట్యాంకులను అమర్చాలని, ఆ విసర్జనాలను ఊరికి దూరంగా అతి జాగ్రత్తగా భూమిలో పాతిపెట్టాలని ప్రభుత్వాలు సూచించాయని గుర్తు చేశారు. అందుబాటులో ఉండే సురక్షితమైన తాగునీరు, మెరుగైన పారిశుధ్యం సమర్ధవంతమైన పరిశుభ్రతా విధానాల అమలు ప్రజారోగ్యాన్ని మెరుగు పరచడానికి దోహదం చేస్తాయి. ప్రతి పౌరునికీ సంపూర్ణ ఆరోగ్యం, జీవనోపాధిని, గౌరవాన్ని పెంపొందించడా నికి నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత (వాష్) విధానాలను సమర్ధవంతంగా పాటించడం ఆరోగ్య సంరక్షణను అందించడానికి, నివారించదగిన మరణాలను నివారించడానికి వాష్ కార్యక్రమం దోహదం చేస్తుందని, వాష్ ను పాటించకపోతే చెట్టు కాండాలు ఎండిపోతూంటే దానికి కారణమైన చెట్టు వేర్లు కుళ్ళిపోడం భూమి లోపల దాగి ఉన్నట్లే బయటకు కనిపించని అనేకానేక అపరిశుభ్రత, పారిశుధ్య కారణాల వల్ల మనుషులకుఅనేక రోగాలు సంక్రమిస్తాయని ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ కె.శ్రీనివాస్ (హైదరాబాద్) వివరించారు. ఎపి మాస్ జిల్లా కోఆర్డినేటర్ చెరుకూరి చంద్రకాంతం, శంఖవరం వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఇనకోటి శ్రీనివాసు దృశ్య, శబ్ద మాధ్యమంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. అవగాహన అనంతరం శిక్షణార్ధులను సమూహాలుగా విభజించి శిక్షణా అంశాలపై రాత పరీక్షను నిర్వహించిన ఎపి మాస్ జిల్లా కోఆర్డినేటర్ చెరుకూరి చంద్రకాంతం ఆయా జవాబులను సమీక్షిస్తూ సుధీర్ఘంగా విధరణలు ఇచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ కె.శ్రీనివాస్ (హైదరాబాద్) తన సంతృప్తిని వ్యక్తం చేశారు.



# అమలాపురం పట్టణం మాదిగ దండోరా నూతన కమిటీ ఎన్నిక

## ముఖ్య అతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ సామ్రాట్ మధు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో 31 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించుకొని వికలాంగుల కొరకు గుండె జబ్బులు పిల్లల కోసం వితంతువుల కోసం అనేక పోరాటాలు చేసి విజయం సాధించారని కోనసీమ జిల్లా దండొర ఇంచార్జ్ డాక్టర్ సామ్రాట్ మధు అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఒక మాదిగల కోసమే కాకుండా అన్ని కులాల కోసం పోరాటం చేసి ఘనవి జయం సాధించారన్నారు. అందరూ మాదిగలు ఐకమత్యంగా ఉండి మన హక్కులు సాధించుకోవాలి అని కోరారు. సీనియర్ దండోరా నాయకులు గంపల సత్య ప్రసాద్ మాదిగ సారథ్యంలో ఈ సమావేశం జరిగింది. సత్య ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే నెల ఏడో తేదీన దండోరా 31 వసంతాలు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి మాదిగ పేటలో దండోరా జెండా



ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఆ రోజు సంక్రాంతి పండుగ ఎలా చేసుకుంటామో అలా చేసుకోవాలన్నారు. ఆరోజు పద్మశ్రీ కృష్ణ మాదిగ జన్మదినం కాబట్టి ప్రతి ఒక్క మాదిగ యువకులు రక్తదానాలు అన్నదానాలు చెయ్యాలని సత్య ప్రసాద్ పిలుపునిచ్చారు. అనంతరం అమలాపురం పట్టణం మాదిగ దండోరా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అమలాపురం పట్టణ దండోరా అధ్యక్షులు గా గంపల విజయ్ మాదిగ , గౌరవ అధ్యక్షులుగా పాపగంటి కోటేష్ మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తొమంద్ర విజయ మాదిగ , అధికార ప్రతినిధిగా దువ్వ సత్యనారాయణ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా పలివెల క్రాంతి కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులుగా కంద్రకోట నవీన్ మాదిగ, కంకిపాటి మోహన్ తేజ మాదిగ కార్యవర్గాన్ని ఏక గ్రీవం ఎన్నుకున్నారు ఈ సమావేశంలో కో ఇన్చార్జ్ డాన్ సూరి మాదిగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు సవరపు బైరవమూర్తి మాదిగ సీనియర్ దండోరా నాయకులు ఆకుమర్తి ఆశీర్వాదం నియోజవర్గం ఇన్చార్జ్ ఆకుమర్తి రమేష్ మాదిగ పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం...!



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్య సాధనలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం ఔతోంది. రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నేతృత్వంలో ప్రణాళిక రూపకల్పనలో నిపుణుల బృందం నిమగ్నమైంది. స్వర్ణాంధ్ర విజన్ -2047 సాధనలో భాగంగా అమరావతి సచివాలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏడాది సుపరిపాలన - తొలి అడుగు పేరిట శాసనసభ్యులు, మంత్రివర్గ సభ్యులు, సివిఏపి బృందాల ప్రత్యేక అధికారులకు ప్రభుత్వ అధికారిక అవగాహనా సదస్సు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. నియోజవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీవీఏపీ టీం సభ్యులతో సహా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఈ సదస్సులో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 15% అభివృద్ధి సాధించడం లక్ష్యంగా నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వం నియోజకవర్గాల వారీగా కార్యాచరణ ప్రణాళికలను సమర్పించాలని నియోజకవర్గాల శాసన సభ్యులను ప్రభుత్వం కోరింది. దీంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం చేయబోయే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం 2025 -26 నాటికి 1,900 హెక్టార్లలో ఆయిల్ ఫామ్ తోటలు అభివృద్ధి చేయాలని, తద్వారా 35,000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించాలని, ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం, ఆంధ్ర అరుణాచలం, ఆంధ్ర శబరిమలై, ఏలేరు జలాశయం, ఎర్రవరంలో ఇటీవల కనుగొన్న గౌతమ బుద్ధుని ఆనవాళ్లు, దారపల్లి, తోటపల్లి, వేళంగి వాటర్ ఫాల్స్ ను పర్యాటక ప్రాంతాలు ఉన్నందున ఏలేరు రిజర్వాయర్లో బనానా బోట్స్, రోప్ వే, వంటివి అభివ్రుద్ది చేయడంతో పాటు నియోజకవర్గాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ప్రణాళికలను సిద్ధం చేసినట్లుగా ప్రణాళికా సంఘం తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ రాహుల్ మేనన్, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైలా సాంబశివరావు, రాష్ట్ర తూర్పు సంఘం సభ్యులు మూది నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో జనసేన అధినేతను కలుస్తాను...

కేసులు ఎత్తి వేయాలని కోరతా...

శెట్టిబత్తుల రాజబాబు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** 2023 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని అవమానించారని నిరసిస్తూ అమలాపురం జనసేనపార్టీ ఆధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సంఘటనలో అప్పటి ప్రభుత్వం పెట్టిన కేసులో సోమవారం అమలాపురం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో కేసు వాయిదాకు జనసేన నాయకులు హాజరయ్యారు. . ప్రజా సమస్యలపై తాము పోరాటం చేసినప్పుడు గత ప్రభుత్వం అక్రమంగా తమపై పలు కేసులు పెట్టడం జరిగిందని కూటమి ప్రభుత్వం మాపై గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు ఎత్తేస్తుందని ఆకాంక్షిస్తున్నామని ఇదే విషయం త్వరలో జనసేన అధ్యక్షులు డిప్యూటీ సి ఎమ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిసి అమలాపురం జనసేన నాయకులు వీరమహిళలపై బనాయించిన కేసులు తీసేయాల్సిందిగా తాను కోరనున్నట్లు అమలాపురం జనసేనపార్టీ మాజీ ఇంచార్జ్, ప్రస్తుత వైసీపీ నేత శెట్టిబత్తుల రాజబాబు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వ పాలన

80.96 లక్షల అంచనా తో పలు భవనాలకు శంకుస్థాపన

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల



**రాయవరం,విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం, మాచవరం గ్రామంలో గల శ్రీ రెడ్డి పట్టాభి రామన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు, మండల పరిషత్ అధ్యక్షులు నౌడు వెంకటరమణ ఆధ్వర్యంలో సుమారు 80.96 లక్షల అంచనాతో పబ్లిక్ హెల్త్ లేబరేటరీ, బి పి హెచ్ యు పబ్లిక్ హెల్త్ బ్లాక్ భవనాలకు, సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, పరిష్కరించడమే కాక పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారంచుడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి, ఎంపీడీవో కీర్తి స్పందన, మాచవరం గ్రామ టిడిపి అధ్యక్షులు మేడపాటి రవీందర్ రెడ్డి, రిమ్మలపూడి బ్రహ్మ రావు చౌదరి, నీటి సంఘం ఉపాధ్యక్షులు రిమ్మలపూడి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రొంగల శ్రీనివాసరావు, కాదా ఏడుకొండలు, కొవ్వూరి ఆదిరె

### నిజాయితీ చూపించిన మడికి విద్యార్థిని బస్‌లో

# దొరికిన పర్స్ ప్రయాణికునికి అందజేత.

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం.** ఉదయం వేమగిరి నుండి రావులపాలెం ప్రయాణం చేస్తున్న పల్లా శీను వేమగిరి నివాసి, అతను ప్రయాణిస్తున్న బస్సులో పర్స్ పోగొట్టుకున్నాడు. ఆ విషయం గమనించకుండా బస్సు దిగి వెళ్లిపోయాడు. అతను పోగొట్టుకున్న పర్స్ అదే బస్సులో ప్రయాణం చేస్తున్న గంధం సుధ(మడికి ) కొత్తపేట గవర్నమెంట్ కాలేజీ విద్యార్థికి ఆ పర్స్ దొరికినది.. వెంటనే రావులపాలెం డిపో మేనేజర్ గారికి అందజేశారు. డిపో మేనేజర్ ఆ విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. వెంటనే పర్స్ లో ఉన్న డ్రైవింగ్ లైసెన్స్,,క్రెడిట్ కార్డ్,,బ్యాంక్ ఏటీఎం కార్డ్, ఆధార్ కార్డ్ ఆధారంగా ఆ ప్రయాణికుని గుర్తించి బస్ స్టేషన్ లో ఆ పర్సులో ఉన్న క్యాష్ రూ. 8100 లు.తో పాటు బస్సు లో పోగొట్టుకున్న పల్లా శీను వారికి డిపో మేనేజర్ %++ం% రమణ అందజేశారు



## వాసవి క్లబ్ - వనితా క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు పంపిణీ...

**మండపేట మండలం... విశ్వం వాయిస్ న్యూస్...** ద్వారపూడి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వనితా క్లబ్ తో కలిసి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ద్వారపూడి బంగారమ్మ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల, వేములపల్లి హనుమాన్ జంక్షన్ వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాల, వేములపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాలలో మొత్తం 200 పాఠ్య, నోట్స్ పుస్తకాలు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. డాన్ టు డెస్క్ కార్యక్రమం లో రీజియన్ చైర్మన్ నార్కెడిమిల్లి వెంకట సుబ్బారావు, డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ ఫర్ ట్రైనింగ్స్ కొనగళ్ళ రాజా, ప్రెసిడెంట్ శ్రీకాకుళపు శంకర్ బాబు, సెక్రటరీ కందుల ఫణీంద్ర, ట్రెజరర్ ఖండవల్లి రామకృష్ణ, వనితా క్లబ్ అధ్యక్షురాలు వాకచర్ల సత్యవేణి, సెక్రటరీ బొండాడ స్వాతి, ట్రెజరర్ బోడ రమ్య,



కంకటాల మురళీకృష్ణ, వాకచర్ల నాగబాబు, కంకటాల సాయి లక్ష్మి ,వాసవి క్లబ్,వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జగన్ కి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఆరోపణలు

**కొత్తపేట జూన్ 23. విశ్వం వాయిస్ న్యూస్** పచ్చ మీడియా,కూటమి ప్రభుత్వం ఇపుడు ప్రజాసమస్యల కోసం కాకుండా,ప్రతిపక్ష నాయకులపై కేసులు విచారణలు,ఆరోపణలు,మొదలవగానే,డిబేట్లు ఆదారాలు లేని "క్యారెక్టర్ అసాసినేషన్" చేస్తున్నాయి. ఈ విష సంస్కృతి చాలా ప్రమాదకరమైనది చంద్రబాబు ప్రతి పక్ష పార్టీ అనేది ఉండకూడదా?ఉంటే ప్రజల్లో తిరగకూడదా?మీరు యాత్రలు చేసినపుడు పుష్కరాల షూటింగ్లు చేసినపుడు,కరకట్ట మునిగిపోయే టైంలో నీరు వదిలినపుడు ప్రజలు చనిపోలేదా అండి అపుడు మీరు కనీసం వారిని ఆదుకునే ప్రయత్నం అయిన చేశారా?ఒక మనిషి చనిపోతే పార్టీలు అంటగట్టి ఆ మనిషికి చిరు సాయం కూడా చేయలేని మీరా మానవత్వం గురించి మాట్లాడటం ఏ పార్టీ వారైనా ప్రమాదవ సాత్తు మరణిస్తే



జగన్ వారికి ఆర్థిక సాయం అందచేశారు మొన్నటికి మొన్న సింహాచలం గోడ కూలి మరణించిన వారిలో జనసేన సభ్యులు ఉన్న జగన్ అన్న వారికి ఆర్థిక సాయం అందచేశారు. అధికారమైన ప్రతిపక్షమైన మనిషిని మనిషిగా చూసింది సాయం అందించింది జగన్ మాత్రమే జగన్ కి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఈ ఆరోపణలు చేస్తున్నారని స్పష్టం అవుతుంది ఇపుడైన మీరు షరతులు కట్టింగులు లేని సూపర్ సిక్స్ అమలు చేసి ఇది ఈ వి ఎం ప్రభుత్వం కాదు ప్రజల ప్రభుత్వం అని నిరూపణ చేసుకోండి.డైవర్షన్ పాలిటిక్స్ ఆపి ప్రజలకు డైరెక్టుగా సంక్షేమ పథకాలు అందచేయండి అని కోరుతున్న కొత్తపేట నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు సునీల్ తెలియజేశారు.

# వికసిత భారత్ అమృతకాల సంకల్ప సభ

**కొత్తపేట జూన్ 23 విశ్వం వాయిస్ న్యూస్.** అంబేద్కర్ కోనసీమజిల్లాలో కొత్తపేట మండలం కొత్తపేట లో మండల బీజేపీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు అధ్యక్షత న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల సుదీర్ఘ పరిపాలనను పురస్కరించుకొని"వికసిత భారత్ అమృతకాల సంకల్ప సభ" పేరుతో సభ నిర్వహించారు. కొత్తపేట గ్రామంలో సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా అంబెడ్కర్ కోనసీమ జిల్లా బీజేపీ ఇంచార్జి పొట్లూరి రామ్మోహన్,రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం,వికసిత భారత్ మండల కన్వీనర్ మలే శ్రీనివాస్ నగేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా ఇంచార్జి పొట్లూరి రామ్మోహన్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత పదకొండేళ్లలో సామాన్య ప్రజల అభివృద్ధికి అనేక పథకాలు తీసుకొచ్చిందని వివరించారు. గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా కోట్లాది మందికి ఉచిత బియ్యం,ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇళ్ల నిర్మాణం,సురక్ష బీమా యోజన ద్వారా భద్రతా బీమా,అలాగే పీఎం స్వనిధి ద్వారా చిన్న వ్యాపారులకు రుణ సౌకర్యం కల్పించడం వంటివి కేంద్ర ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని తెలిపారు. దేశ వ్యాప్తంగా వందలాది స్కీముల అమలుతో గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. యువత ఉపాధికి ప్రాధాన్యం ఇచ్చి,వారి చేతిలో నైపుణ్య శిక్షణతో పాటు వ్యాపార అవకాశాలు అందుబాటు లోకి తేవడం ద్వారా దేశ నిర్మాణంలో భాగస్వామ్యంగా మార్చడమే లక్ష్యమని రామ్మోహన్ చెప్పారు. రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, జిల్లా అధికార ప్రతినిధి మలే శ్రీనివాస్



నాగేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పథకాలు జాతిని 2047 నాటికి ప్రపంచంలో అగ్రస్థానానికి చేర్చే దిశగా నడుస్తున్నాయని పేర్కొన్నారు. ఇవి కేవలం సంక్షేమ పథకాలు కాకుండా దేశ పునర్ని ర్మాణానికి బలమైన పునాదులుగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ యొక్క జీవిత విశేషాలను ఆర్ యస్ యస్ కోనసీమ బౌద్ధ ప్రముక్ టి.ఆంజనేయులు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, నియోజకవర్గ కో కన్వీనర్ కోటిపల్లి దామోదర్,యస్ సి మోర్చా జిల్లా అధ్యక్షుడు పోనుగుపాటి శ్రీనివాస్, జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు మద్దంశెట్టి శ్రీనివాస్ రావు,సోషల్ మీడియా కన్వీనర్ పెన్నాడ నారాయణ రావు, గోలకోటి వెంకటేశ్వరరావు, కోటిపల్లి సుబ్రహ్మణ్యం,సురవరపు సాయి ప్రకాష్,భామిడిపాటి లక్ష్మీనారాయణ,బల్ల రాజు, ఇళ్ల పల్లంశెట్టి, కిరణ్,బొర్రా ఆంజనేయులు,కుడిపూడి దావీదు,అన్య%శీ% సత్యన్నారాయణ, పోసింసెట్టి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో ఒలింపిక్ డే

ప్రారంభించిన బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్ సాత్విక్ సాయిరాజ్..




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో సోమవారం ఒలింపిక్ డే రన్ ను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక ఆఫీసర్స్ క్లబ్ నందు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అల్లాడ శరత్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అంతర్జాతీయ బాడ్మింటన్ క్రీడాకారుడు రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ, అమలాపురం డిఎస్పీ టిఎస్ఆర్కే ప్రసాద్ ఈ రన్ ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ 1897 జూన్ 22 న ఏథెన్స్ నగరంలో ఒలింపిక్ గేమ్స్ ప్రారంభమైన సందర్భాన్ని పురస్కరించుకొని ఒలింపిక్ డే రన్ ను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. గత 25 సంవత్సరాలుగా తాము అమలాపురంలో ఈ రన్ ను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్ సాత్విక్ సాయిరాజ్ ఈ ఒలింపిక రన్ లో పాల్గొనడం చాలా సంతోషం కలిగించిందని అన్నారు. సాత్విక్ ను స్ఫూర్తిగా తీసుకుని మరెందరో క్రీడాకారులు దేశం గర్వించే స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. స్పోర్ట్స్ ఫర్ యూనిటీ నినాదాలతో రన్ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## యువత పోరు కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు జగ్గిరెడ్డి గారు

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు యూత్ విభాగం మరియు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమానికి అమలాపురం కలెక్టర్ గారి కార్యాలయం వద్దకు



వెళ్తున్న కొత్తపేట నియోజకవర్గ యూత్ విభాగం మరియు విద్యార్థి విభాగం వారిని జెండా ఊపి ప్రారంభించిన డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గారు.. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# విడాకులు తీసుకున్న పురుషులే కిలాడీ లేడి టార్గెట్

## 12 పెళ్లిళ్లు చేసుకున్న నిత్య పెళ్లి కూతురు
## సినీ పక్కిలో కుటుంబం ఏర్పాటు
## విడాకులు తీసుకున్న వారే టార్గెట్
## తిరగబడితే తప్పుడు కేసులు


BETHI VEERA DURGA NEELIMA

**అమలాపురం, జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే స్పందన అర్జీ పరిష్కార వేదికకి 12 పెళ్లిళ్లు చేసుకున్న నిత్య పెళ్లికూతురుపై సోమవారం ఎస్పీ బి కృష్ణారావుకు రామచంద్రాపురం, గ్రామానికి చెందిన బేతి వీర దుర్గ నీలిమ, ఆమె తల్లి బేతి వీరలక్ష్మి, రామకృష్ణ, కళ్యాణ్ లు పై నరసాపురం పాలకొల్లు కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు

**వివరాల్లోకి వెళితే :-**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం గ్రామానికి చెందిన బేతి వీర దుర్గ నీలిమ ఆమె తల్లి వీరలక్ష్మి, తండ్రిగా రామకృష్ణ, సోదరడుగా కళ్యాణ్ సినీ పక్కిలో కుటుంబంగా ఏర్పడి భార్యలతో విడాకులు తీసుకుని ఆర్థిక స్థోమత కలిగి ఉన్న వ్యక్తులను మరియు డిప్రెషన్ లో ఉన్న పురుషులను ఎన్నుకుని వారికి కిలాడీ లేడీ మాయమాటలు చెప్పి వివాహం వరకు తీసుకువెళ్లి అందిన కాడకు దండుకుంటూ లక్షల్లో డబ్బులు వసూలు చేసుకుని పరారయ్యారు ఈ విషయం తెలుసుకుని అడిగిన బాధిత పురుషులపై ఎదురు తిరిగి తప్పుడు కేసులు పెట్టి వేధించేవారు అసలే భార్యా బాధితులు ఆపై సెక్షన్498 కేసు నమోదయి మానసికంగా, సమస్యలు ఎదుర్కొంటున్న వారు కావడం వల్ల వీరిపై కేసులు పెట్టేందుకు సాహసించకపోవడంతో వారు ఆడింది ఆటగా పాడింది పాటగా రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 12 మంది పురుషులను మోసం చేసి లక్షల్లో డబ్బులు వసూలు చేసుకుని పరారైన నిత్య పెళ్లికూతురు, కిలాడి లేడి బేతి వీర దుర్గ నీలిమ పై కేసులు నమోదు కావడంతో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు గతంలో వీరిపై కొంతమంది కేసులు పెట్టిన పోలీసు వారు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వెనక రాజకీయ అండదండలు వీరికి మెండుగా ఉన్నాయేమో అనే అనుమానాన్ని బాధితులు వ్యక్తపరుస్తున్నారు

ఏది ఏమైనా సినీ పక్కిలో కుటుంబాన్ని ఏర్పరచుకుని విడాకులు తీసుకున్న పురుషులకు ఎరవేసి, మాయ మాటలు చెప్పి పెళ్లి వరకు తీసుకువచ్చిన బేతి వీర దుర్గ నీలిమ కు శుభం కార్డు పడింది ఈ క్రమంలో సోమవారం నరసాపురం, పాలకొల్లు కొవ్వూరు కి చెందిన బాధితులు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసి తమలాగా వేరొక మోసపోకుండా ఉండేందుకు వారిపై తగు చర్యలు తీసుకోవాలని నిత్య పెళ్లికూతురు కాజేసిన సొమ్మును తిరిగి తమకు ఇప్పించాలని బాధితులు ఎస్పీని కోరుతూ ఫిర్యాదులో పేర్కొన్నారు.












## వాడపల్లి లో శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు

**కొత్తపేట ఆత్రేయపురం జూన్ 23. విశ్వం వాయిస్ న్యూస్ :** వాడపల్లిలో ఘనంగా బలిదాన్ దివాస్. డా.శ్యామాప్రసాద్ ముఖర్జీకి నాయకుల నివాళులు. ఆత్రేయపురం మండలం లోని వాడపల్లి గ్రామంలో బలిదాన్ దివాస్ సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు యు. వెంకటేశ్వరరావు సారథ్యంలో,బూత్ అధ్యక్షుడు పడాల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా ఇన్చార్జి తమనంపూడి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక, ఆర్థిక జాతీయ వాదంతో కూడిన భావజాలానికి మార్గదర్శకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిసాన్ నహీ చలేగా అనే నినాదంతో దేశ ఏకత్వం కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు ఆయన అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు నడింపల్లి సుబ్బరాజు,రాష్ట్ర యువమోర్చ కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ అల్లు భాస్కరరావు,కిసాన్ మోర్చా జోనల్ ఇన్‌ఛార్జ్ చేకూరి రమేష్ వర్మ, ముదునూరి వెంకట సూర్యనారాయణ రాజు,సాధనాల సూర్య నారాయణ,పడాల లక్ష్మి గణపతి,అల్లు త్రిమూర్తులు, సాధనాల సుబ్బారావు, యార్లగడ్డ ఆనందరావు, గూడూరి ఆనందరావు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 9 నెలల్లోనే అధికారం చేపట్టి రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన నేత

### దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ లో నల్లమిల్లి ముఖ్య అతిథిలు గా పాల్గొన్న ఎమ్మెల్యేలు వేగుళ్ళ, నల్లమిల్లి..

**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్,రిపోర్టర్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,విశ్వ విఖ్యాత నట సార్వభౌమ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని రాయవరం మండలం పసలపూడి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మెన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి లు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యేలకు గ్రామంలోని టీడీపీ శ్రేణులు భారీ ఎత్తున స్వాగతం పలికగా, భారీ ఊరేగింపుగా ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు, ఎన్టీఆర్ విగ్రహాన్ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ వివివి చౌదరి (కూర్మాపురం అబ్బు ), జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్య అతిథుల





## మహేశ్‌బాబుతో కలిసి పనిచేసినప్పుడు గిల్టీగా ఫీలయ్యా..

అతడు, సైనికుడు సినిమాల్లో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు తో జోడీ కట్టింది హీరోయిన్ త్రిష నిజానికి ఈ బ్యూటీకి మహేశ్ సినీ ఇండస్ట్రీలోకి రాకముందే తెలుసు. వీరిద్దరూ చెన్నైలోనే కాలేజీ విద్య పూర్తి చేశారు. మ్యూచువల్ ఫ్రెండ్స్ ద్వారా మహేశ్, త్రిష మధ్య పరిచయం ఏర్పడింది. కానీ యాక్టర్స్ అవుతామని అస్సలు అనుకోలేదని గతంలో ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. అదే ఇంటర్వ్యూలో మహేశ్ గురించి మరిన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.

షూటింగ్ అయిపోగానే..

త్రిష మాట్లాడుతూ.. మహేశ్ అద్భుతమైన నటుడు. నాకు ఇష్టమైన నటుల్లో ఆయన ఒకరు. పెద్ద స్టార్ అయినప్పటికీ తోటి నటులను ఎంతో గౌరవిస్తారు. చాలామందికి అది చేతకాదు. తను చాలా ప్రొఫెషనల్. చాలా హార్డ్‌వర్క్ చేస్తారు. నాకేమో.. షూటింగ్ అయిపోగానే అలసటతో త్వరగా ఇంటికి వెళ్లిపోదామనిపిస్తుంది. కానీ వేకువజామునే సెట్‌కు వచ్చిన మహేశ్ మాత్రం రాత్రి 10.30 గంటలవరకు అక్కడే ఉంటాడు. అలా ఆయనతో కలిసి పనిచేసేటప్పుడు గిల్టీగా ఫీలయ్యాను.

ఎప్పుడూ మానిటర్ దగ్గరే..

తను వానిటీ వ్యాన్‌కు వెళ్లగా నేనెప్పుడూ చూడలే దు. తన సీన్ షూట్ లేనప్పుడు కూడా.. మానిటర్ దగ్గరే కూర్చునేవారు అని చెప్పుకొచ్చిం ది. త్రిష చివరగా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో నటించింది. మహేశ్‌బాబు సినిమా చేస్తున్నాడు. రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా చేస్తోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది.



## ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేసిన కథతో హిట్టుకొట్టిన యంగ్ హీరో..

2013లో విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది ఓ సినిమా. చిన్న చిత్రంగా అడియన్స్ ముందుకు వచ్చి సంచలనం సృష్టించింది. అంతేకాదు.. తక్కువ సమయంలోనే ఆ మూవీ ప్రేక్షకుల హృదయాలను దొచుకుంది. అయితే ఆ చిత్రాన్ని ముగ్గురు స్టార్స్ రిజెక్ట్ చేశారు. చివరకు ఓ యంగ్ హీరో ఆ సినిమా చేసేందుకు ముందుకు వచ్చారు. కట్ చేస్తే ఆ మూవీ ఏకంగా 55 అవార్డులు గెలుచుకుంది. అందులో అతడి అద్భుతమైన నటనకు విమర్శకుల ప్రశంసలు వచ్చాయి. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా.. ? అదే భాగ్ మిల్కా భాగ్.. బాలీవుడ్ ఇండస్ట్రీలో సెన్సేషన్ అయిన మూవీ. రాకేష్ ఓం ప్రకాష్ మెహ్రా దర్శకత్వం వహించిన ఈ సినిమాను ప్రముఖ రన్నర్ మిల్కా సింగ్ జీవితం ఆధారంగా రూపొందించారు. ఇందులో ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్ర పోషించారు. అయితే ఈ సినిమాను ఫర్హాన్ అక్తర్ కంటే ముందు బీటౌన్ ఇండస్ట్రీలో పాపులర్ అయిన అమిర్ ఖాన్, హృతిక్ రోషన్, రణవీర్ సింగ్ లకు వినిపించారు. కానీ ఈ ముగ్గురు బయోపిక్ సినిమాను చేసేందుకు ముందుకు రాలేదట. ఈ విషయాన్ని రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా తన ఆత్మకథ 'ది స్ట్రేంజర్ ఇన్ ది మిర్రర్'లో రాసుకొచ్చారు. 'నేను ఈ కథను హృతిక్ రోషన్‌కి చెప్పాను. కానీ అప్పటికే అతడి చేతిలో క్రిష్ సినిమాలు ఒప్పుకోవడం వల్ల ఈ సినిమాకు నో చెప్పారు. ఆ తర్వాత నాతో కలిసి రంగ్ దే బసంతి సినిమా చేసిన అమిర్ ఖాన్ సైతం ఈ మూవీని రిజెక్ట్ చేశారు. అప్పుడు ఈ సినిమాకు రణవీర్ సింగ్ సరిపోతాడని అనుకున్నాను. కానీ అతడు కూడా ఈ సినిమాను వదిలేశాడు. కేవలం 15 నిమిషాలు కథ విన్న ఫర్హాన్ అక్తర్ మాత్రం వెంటనే ఒప్పుకున్నాడు" అంటూ రాసుకొచ్చారు. ఈ సినిమాను రూ. 30 కోట్ల బడ్జెట్‌తో నిర్మించగా బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా రూ.168 కోట్లు రాబట్టింది. అంతేకాకుండా ఈ సినిమాకు ఉత్తమ కొరియోగ్రఫీకి రెండు జాతీయ అవార్డులను గెలుచుకుంది. అలాగే . ఫర్హాన్ అక్తర్ ఉత్తమ నటుడిగా ఫిలింఫేర్ అవార్డును గెలుచుకున్నారు. నివేదికల ప్రకారం ఈ సినిమా మొత్తం 55 అవార్డులు గెలుచుకుందట. ప్రస్తుతం హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com